**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



# మనవార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

Telangana | సంపుటి: 1, సంచిక: 131 | volume: 1, Issue:131 | మంగళవారం 09 డిసెంబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00


# రాష్ట్ర భవిష్యత్తు కోసం భారీ లక్ష్యాలు



- తెలంగాణను దేశంలో ముందునుంచే రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్న సీఎం సంకల్పం...
- సేవా, తయారీ, వ్యవసాయ రంగాలుగా విభజించిన అభివృద్ధి ప్రణాళిక...
- అంతర్జాతీయ స్థాయి పెట్టుబడులకు ఆహ్వానం, నిపుణుల సహకారానికి పిలుపు...

హైదరాబాద్, డిసెంబర్ 8 : తెలంగాణను దేశంలో ముందంజలో నిలపాలన్న లక్ష్యంతో తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌ను ప్రవేశపెట్టినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. భారత్ ఫ్యూచర్ సిటీలో ప్రారంభమైన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ తొలి రోజు సదస్సులో సీఎం మాట్లాడుతూ, భవిష్యత్తు కోసం నిర్ణయించిన ఆర్థిక, సామాజిక లక్ష్యాలను నిపుణులు, మేధావులు, పారిశ్రామికవేత్తలతో పంచుకున్నారు. 2047 నాటికి ప్రపంచంలో అత్యుత్తమ రాష్ట్రంగా తెలంగాణను మార్చాలని ప్రభుత్వం సంకల్పించిందని వెల్లడించారు. రాష్ట్ర ప్రజలు, నిపుణులు, పెట్టుబడిదారులు కలిసి ఈ ప్రయాణంలో భాగస్వామ్యం కావాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.నితెలంగాణను సేవా రంగం, తయారీ రంగం, వ్యవసాయ రంగం అనే మూడు ప్రధాన విభాగాలుగా విభజించి అభివృద్ధి ప్రణాళిక రూపొందించినట్లు ఆయన తెలిపారు. వీటిని వరుసగా కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ, పెరి అర్బన్ రీజియన్ ఎకానమీ, గ్రామీణ వ్యవసాయ రీజియన్ ఎకానమీ అనే మండళ్లుగా అమలు చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఈ లక్ష్యాల సాధనలో ప్రజల అభిప్రాయాలు, కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగ సూచనలు, ఐఎస్బీ, నీతి ఆయోగ్ నిపుణుల పరిశోధనలు కీలక పాత్ర పోషించాయని సీఎం చెప్పారు. తెలంగాణ భవిష్యత్తు రూపకల్పనలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు.నిరాష్ట్ర ఆర్థిక ప్రగతికి స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశించినట్లు తెలియజేసిన సీఎం, 2034 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న లక్ష్యాన్ని వెల్లడించారు. దేశ జీడీపీలో ప్రస్తుతం 5% వాటా అందిస్తున్న తెలంగాణ, భవిష్యత్తులో 10% వాటా సాధించడం ద్వారా జాతీయ అభివృద్ధికి ప్రముఖంగా సహకరించాలని ఆశిస్తున్నట్లు చెప్పారు. చైనా గ్వాంగ్‌డాంగ్ ప్రావిన్స్ అభివృద్ధి ఉదాహరణగా తీసుకుని, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్ మోడళ్లను అధ్యయనం చేసి తెలంగాణ అభివృద్ధి వ్యూహం రూపొందించినట్లు పేర్కొన్నారు.నితెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత ఇప్పుడు ప్రపంచ స్థాయి పెట్టుబడులకు కేంద్రంగా ఎదిగే శక్తి రాష్ట్రానికి ఉందని సీఎం అన్నారు. పెట్టుబడిదారుల కోసం అనుకూల వాతావరణం, అవకాశాలు సమృద్ధిగా ఉన్నాయని, తెలంగాణను అభివృద్ధి దిశగా నడిపేందుకు ప్రపంచవ్యాప్తంగా సహకారం కోరుతున్నామని తెలిపారు. తెలంగాణ రైజింగ్ విజన్ కష్టసాధ్యంగా కనిపించినప్పటికీ దాన్ని సాధించగల సామర్థ్యం, ధైర్యం రాష్ట్రానికి ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రణాళికలకు ప్రజలు, నిపుణులు, పెట్టుబడిదారులు తోడైతే తెలంగాణ లక్ష్యాలను అధిగమించి ముందుకు సాగుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# రక్షణ ఉత్పత్తిలో ఆత్మనిర్భర్ లక్ష్యాలు



- ఐడీఏఎస్ ప్రొబేషనర్లతో చర్చించిన రక్షణ ఉత్పత్తి కార్యదర్శి...

**న్యూఢిల్లి, డిసెంబర్ 8 :** నిరక్షణ ఉత్పత్తి విభాగ కార్యదర్శి సంజీవ్ కుమార్ నేడు న్యూఢిల్లీలో ఐడీఏఎస్ (ఇండియన్ డిఫెన్స్ అకౌంట్స్ సర్వీస్) ప్రొబేషనర్లతో సమావేశం నిర్వహించారు. రక్షణ ఉత్పత్తి, కొనుగోళ్లలో ఉండే సంక్లిష్ట ప్రక్రియలు, ఆర్థిక వ్యవస్థలోని వాస్తవ సవాళ్లు, సంస్థాగత పరస్పర సహకారం అవసరంపై ఈ సమావేశం చర్చకు వేదికైంది.రక్షణ రంగంలో కొనుగోళ్లు, ఉత్పత్తి ప్రక్రియలు కేవలం లావాదేవీలుగా కాకుండా, అనేక నిబంధనలు, ఆడిట్ ప్రమాణాలు, శాసనపరమైన సమగ్రతకు లోబడి ఉంటాయని సంజీవ్ కుమార్ వివరించారు. ప్రత్యేకంగా వివిధ విభాగాల మధ్య సమన్వయం లోపిస్తే విధానాలు ఆలస్యం కావడం, ఆర్థిక నష్టాలు రావడం, జాతీయ రక్షణ అవసరాలకు ఆటంకం కలగడం వంటి సమస్యలను ప్రొబేషనర్లు అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు.నిభారతదేశం రక్షణ ఉత్పత్తి రంగంలో ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాలను చేరుకోవడమే ప్రధాన విధానమని, దేశీయ ఉత్పత్తి సామర్థ్యాలను పెంచేందుకు ప్రభుత్వం బలంగా ప్రయత్నిస్తోందని ఆయన పేర్కొన్నారు.

## దేశ రక్షణలో సైనికుల త్యాగమే అసలు దేశభక్తి : అమిత్ షా



**అహ్మదాబాద్, డిసెంబర్ 8:** అర్మ్డ్ ఫోర్సెస్ ఫ్లాగ్ డే సందర్భంగా గుజరాత్ రాష్ట్ర సైనిక్ వెల్ఫేర్ అండ్ రీసెటిల్‌మెంట్ శాఖ, రాజ్య సైనిక్ బోర్డు సంయుక్తంగా కేంద్ర హోంమంత్రి మరియు సహకార శాఖ మంత్రి అమిత్ షాను అహ్మదాబాద్‌లో సత్కరించింది. ఫ్లాగ్ డే గుర్తింపుగా అమిత్ షా ఛాతీపై ఫ్లాగ్ పిన్ చేసి గౌరవం తెలిపిన అధికారులు, సైనిక సంక్షేమ కార్యక్రమాలపై ప్రభుత్వ మద్దతుకు ధన్యవాదాలు తెలిపారు. సైనికులు మరియు వారి కుటుంబాల కోసం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, పునరావాస విధానాలు, సామాజిక భద్రత పథకాలు మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు.

## మియాపూర్‌లో భారీ స్థలాక్రమణలపై హైడ్రా కఠిన చర్యలు



**హైదరాబాద్, డిసెంబర్ 8 :** రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలంలోని మియాపూర్ విలేజ్ మక్తామహబూబ్‌పేట ప్రాంతంలో ప్రభుత్వం తన విలువైన భూమిని నిలబెట్టుకోవడానికి కీలక చర్యలు చేపట్టింది. హైడ్రా బృందం సోమవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో సుమారు 5 ఎకరాల ప్రభుత్వ భూమిని అక్రమ ఆక్రమణల నుండి స్వాధీనం చేసుకుంది.మక్తామహబూబ్ కుంటను ఆక్రమించేందుకు జరిగిన ప్రయత్నాలను అడ్డుకుంటూ, ప్రభుత్వం రూ. 600 కోట్ల విలువైన భూమిని రక్షించడంలో విజయం సాధించినట్లు అధికారులు తెలిపారు.

## అవినీతి నిర్మూలనకు కలిసివద్దాం




**-వరంగల్, డిసెంబర్ 8** అంతర్జాతీయ అవినీతి నిరోధక దినోత్సవం (డిసెంబర్ 9) సందర్భంగా ఈ నెల 3వ తేదీ నుండి 9వ తేదీ వరకు తెలంగాణ అవినీతి నిరోధక శాఖ రాష్ట్రవ్యాప్తంగా "అవినీతి నిరోధక వారోత్సవం" నిర్వహిస్తోంది. ప్రజల్లో అవగాహన పెంపుతో పాటు, అవినీతిని అరికట్టడానికి సంయుక్త చర్యలు అవసరమనే భావనను సమాజం ముందుకు తీసుకురావడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిలిచింది.నిఈ కార్యక్రమంలో భాగంగా వరంగల్‌లో అవినీతి వ్యతిరేక ర్యాలీ నిర్వహించబడింది. ఈ ర్యాలీలో వరంగల్ పోలీస్ కమిషనర్ సున్‌ప్రీత్ సింగ్ ఐపీఎస్ పాల్గొని, విద్యార్థులు, ఏసీబీ అధికారులు మరియు ఇతర పోలీస్ సిబ్బందితో కలిసి నినాదాలు చేశారు. అవినీతి వ్యతిరేక సందేశాలతో కూడిన బ్యానర్లు, అవగాహన నినాదాలు, 1064 టోల్ ఫ్రీ నంబర్‌పై ప్రచారం ఈ ర్యాలీ విశేషంగా నిలిచింది.ప్రజలు, ముఖ్యంగా యువత, అవినీతి పెరుగుదలను అరికట్టడంలో కీలక పాత్ర పోషించాలని కమిషనర్ పిలుపునిచ్చారు. "ప్రతి పౌరుడూ అవినీతి వ్యతిరేకంగా స్పందిస్తేనే వ్యవస్థ మారుతుంది. లంచం డిమాండ్ చేసే వారిని భయపడకుండా ఎవరైనా 1064 కు డయల్ చేయాలి," అని ఆయన పేర్కొన్నారు. ఫిర్యాదు దారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడుతాయని అధికారలు భరోసా ఇచ్చారు.అవినీతి నిర్మూలన బాధ్యత ప్రభుత్వం, సంస్థలు మాత్రమే కాకుండా సామాజిక బాధ్యత కూడా కావాలని స్పష్టం చేస్తూ, ఏసీబీ అధికారులు ప్రజల్లో నైతిక విలువలు, బాధ్యతాభావం పెంపు అవసరాన్ని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలు, ప్రచార ర్యాలీలు, చర్చలు నిర్వహించేందుకు కూడా ప్రణాళికలు సిద్ధమయ్యాయి.

## వందే భారత్ స్లీపర్ వచ్చేస్తోంది..!




దేశవ్యాప్తంగా వందే భారత్ రైళ్లతో ప్రయాణ అనుభవాన్ని మరోస్థాయికి తీసుకెళ్తున్న భారతీయ రైల్వే, త్వరలోనే స్లీపర్ వెర్షన్‌ను కూడా పట్టాలెక్కించేందుకు సిద్ధమైంది. సుదూర ప్రయాణాలు చేసే ప్రయాణికులకు సౌకర్యవంతమైన, వేగవంతమైన ప్రయాణాన్ని అందించాలనే లక్ష్యంతో ఈ రైలు రూపుదిద్దుకుంటోంది. రాజధాని తరహా సదుపాయాలతో కూడిన మొదటి రైలు ఢిల్లీ–పాట్నా మార్గంలో నడవనుండటం ప్రత్యేకతగా మారింది. డిసెంబర్ చివరి నాటికి రాకపోకలు ప్రారంభం కానున్నట్లు సమాచారం.నిబెంగళూరులోని బీఈఎంఎల్ (భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్) ఫ్యాక్టరీలో వందే భారత్ స్లీపర్ రైళ్లు తయారవుతున్నాయి. రెండు రేక్‌లలో ఒకటి ఇప్పటికే తయారీ పూర్తిచేసి డిసెంబర్ 12న ఉత్తర రైల్వేకు వెళ్లనుంది. ఈ రైలు ఢిల్లీ–పాట్నా మార్గంలో ముందుగా ట్రయల్ రన్ చేయనున్నారు. మొత్తం 16 కోచ్‌లతో కూడిన ఈ రైల్లో 827 బెర్తులు ఉంటాయి. వీటిలో 611 థర్డ్ ఏసీ, 188 సెకండ్ ఏసీ, 24 ఫస్ట్ ఏసీ బెర్తులు ఉండటం విశేషం. ఈ రైలులో ప్రయాణికులకు అత్యాధునిక సౌకర్యాలు అందుబాటులో ఉండనున్నాయి.

## సైబర్ మోసాలపై అప్రమత్తతకు పిలుపు

- ప్రజలకు హెచ్చరికలు జారీ చేసిన తెలంగాణ పోలీసులు...

**హైదరాబాద్, డిసెంబర్ 8 :** రాష్ట్రంలో పెరుగుతున్న సైబర్ నేరాల నేపథ్యంలో పౌరులు అప్రమత్తంగా




ఉండాలని తెలంగాణ పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఆన్‌లైన్‌లో పరిచయమైన వ్యక్తులతో ఆర్థిక లావాదేవీలు, వ్యక్తిగత వివరాలు పంచుకోవడం ప్రమాదకరమని, ఇటువంటి చర్యలు మోసాలకు దారితీసే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. ప్రజలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే భారీ ఆర్థిక నష్టం చవిచూడాల్సి వస్తుందని అధికారులు తెలిపారు.నిఆన్‌లైన్ ఫ్రెండ్‌షిప్, ఫేక్ అకౌంట్లు, డేటింగ్ ప్లాట్‌ఫారాలు, ఇన్‌స్టంట్ మెసేజింగ్ యాప్‌ల ద్వారా మోసగాళ్లు నమ్మకాన్ని సంపాదించి డబ్బులు దోచుకునే ప్రయత్నాలు విస్తరిస్తున్నాయని పోలీసులు చెప్పారు. అపరిచితులు రిక్వెస్ట్‌లు పంపితే అంగీకరించకూడదని, తమ వ్యక్తిగత విషయాలు వారితో పంచుకోవద్దని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు తమ ఆర్థిక సమాచారాన్ని, ఆధార్, బ్యాంకు వివరాలు లేదా ప్రైవేట్ ఫోటోలు, వీడియోలు అడిగినా వెంటనే నిరాకరించాలని పోలీసులు పేర్కొన్నారు.నిఇటువంటి మోసాల లక్ష్యం ఎక్కువగా యువత, ఉద్యోగులు, వృద్ధులు అయి ఉంటారని అధికారులు వెల్లడించారు. పరిచయం పేరుతో బంధం పెంచి, తర్వాత బెదిరింపులు, బ్లాక్‌మెయిల్ చేసే సంఘటనలు కూడా నమోదవుతున్నాయి. ప్రజలు తమ వ్యక్తిగత డేటా ఆన్‌లైన్‌లో సురక్షితంగా ఉండేలా జాగ్రత్త వహించాలని, అవసరమైన భద్రతా చర్యలు తీసుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు.నిసైబర్ నేరం జరిగితే వెంటనే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని, ఫిర్యాదు చేస్తేనే నష్టం తిరిగి పొందే అవకాశం ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. మోసగాళ్లకు ఫోటోలు, వీడియోలు పంపకూడదు; అనుమానాస్పద ఆన్‌లైన్ లింకులు, వెబ్‌సైట్లు క్లిక్ చేయకూడదని కూడా సూచించారు. ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించడమే ఈ నేరాలను అడ్డుకునే ఉత్తమ మార్గమని హైదరాబాద్, రాచకొండ, సైబరాబాద్ పోలీసులు పిలుపు ఇస్తున్నారు.

# అభివృద్ధి అంటే జేబులు నింపుకోవడం కాదు

**-దెందుకూరు సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ...**
**-ప్రజలు నమ్మి ఓటేస్తే..ఊరు కోసం సొంత నిధులు ఖర్చు చేశాను...**
**-మాటిస్తున్న పగిడిపల్లి శ్రీనివాసరావుని గెలిపించండి...**
**-తనతో అభివృద్ధి చేపించే బాధ్యత నాదే...**
**-వెంకటకృష్ణనిని కాంగ్రెస్ గెలుపుతోనే దెందుకూరు గ్రామ అభివృద్ధి...**

**మధిర, డిసెంబర్8 ( మన వార్త):**గ్రామ ప్రజలు ఇచ్చిన విశ్వాసం మద్దతుతో గ్రామ ప్రజా ప్రతినిధిగా పదేళ్లలో దెందుకూరు గ్రామంలో ఎన్నో సమస్యలకు పరిష్కారాలు చూపమన్నారు ఆ



గ్రామ సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ.స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా దెందుకూరు గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్,సిపిఐ బలపరిచిన పగిడిపల్లి శ్రీనివాసరావు గెలుపును కాంక్షిస్తూ సోమవారం వెంకటకృష్ణ గ్రామంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గ్రామ అభివృద్ధి కోసం ప్రజల ప్రయోజనాలు,మేలు కోసం అనునిత్యం తపిస్తున్నామని చెప్పారు.మరోసారి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అవకాశం ఇవ్వాలని కోరారు.పగిడిపల్లి శ్రీనివాసరావుని గ్రామ ప్రజాప్రతినిధిగా (సర్పంచ్) గ్రామ ప్రజలు మద్దతు తెలిపితే కాంగ్రెస్ ప్రభుత్వంలో దెందుకూరు గ్రామ అభివృద్ధికి బాటలు పడతాయి అన్నారు.గ్రామ ప్రజలు కోట వెంకటకృష్ణ విజయశాంతి దంపతులను ఆదరించినట్లే పగిడిపల్లి శ్రీనివాసరావుని కూడా ప్రజలు ఆదరించాలని కోరారు.గత పాలకుల పాలనలో గ్రామ అభివృద్ధి కోసం ఎన్నో ఇబ్బందులు పడ్డామని చెప్పారు.అయితే ఆనాటి మధిర శాసన సభ్యులు,ప్రస్తుత డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కృషితో ఆయన ఇచ్చిన గ్రాండ్స్ తో గ్రామంలో సీసీ రోడ్లు,వీధిలైట్లు,వాటర్ ట్యాంకులు,పంచాయతీ కార్యాలయం నిర్మించామని తెలిపారు.నినిగ్రామం కోసం సొంత నిధులునినిగ్రామ ప్రజలు కోట దంపతులను నమ్మి నిరెండుసార్లు గ్రామ సర్పంచిగా అవకాశం ఇచ్చారని ప్రజల నమ్మకాన్ని,విశ్వసాన్ని విస్మరించకుండా రాష్ట్రంలో దెందుకూరు గ్రామాన్ని ఆదర్శంగా నిలపాలనే తపనతో తన తండ్రి దివంగత నేత కోట ఆంజనేయులు తన అభివృద్ధి కోసం ఇచ్చిన వ్యాపారాల్లో కష్టపడి సంపాదించి ఊరు కోసం సొంత నిధులు ఖర్చు చేశామన్నారు.ఎస్సీ స్మశాన వాటికలో కర్మకాండలు నిర్వహించేటందుకు ఒక రూముని నిర్మించామన్నారు.గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం పెంపొందించేందుకు గ్రామ ప్రజల సహకారంతో ఊర్లో అద్భుతమైన దేవాలయాలు నిర్మించామన్నారు.గ్రామంలో పంచాయతీ కార్యాలయం నిర్మాణంలో నిధులు సరిపోక సొంత నిధులు 4 లక్షలు ఖర్చు చేశానని చెప్పారు.అలాగే పంచాయతీ కార్యాలయం సమీపంలో దాతలు సహకారంతో ఊరికి సెంటర్లో ఐదుసెటర్లు నిర్మించి,మరొ రెండు సెటర్లు తన తండ్రి పేరుతో సొంత నిధులతో సెటర్స్ నిర్మించి షాపుల నుంచి వచ్చే రెంట్ ను గ్రామలోని దేవాలయాలకి అనుసంధానం చేశానని తెలిపారు.నినిప్రతి ప్రభుత్వ పథకం ప్రతి ఇంటికినినికాంగ్రెస్ అభ్యర్థి పగిడిపల్లి శ్రీనివాసరావుని గెలిపించుకుంటే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సహకారంతో ప్రభుత్వం నుండి నిధులు రాబట్టి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవచ్చన్నారు.గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకం ప్రతి ఇంటికి చేర్చే బాధ్యత గ్రామ కాంగ్రెస్ నాయకత్వం తీసుకుంటుందన్నారు.పగిడిపల్లి శ్రీనివాసరావు గ్రామ అభివృద్ధి కోసం పాటుపడే తత్వం ఉన్న వ్యక్తి అనినిజేబులు నింపుకునే వారి పట్ల గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.నినిమీ వెంకటకృష్ణ మీకు మాటిస్తున్నాడునినిదెందుకూరు గ్రామ ప్రజలకు మీ కోట వెంకటకృష్ణ మీకు మాటిస్తున్నాడు.అధికార పార్టీ సర్పంచ్ అభ్యర్థి పగిడిపల్లి శ్రీనివాసరావుని భారీ మెజార్టీతో గెలిపించండి తనతో గ్రామాన్ని అభివృద్ధి చేపించే బాధ్యత తనదేనని గ్రామ ప్రజలకు వెంకటకృష్ణ హామీ ఇచ్చారు.

# 'మల్యాల గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తా'



**మల్యాల, డిసెంబర్ 08 (మన వార్త ప్రతినిధి)**మల్యాల మేజర్ గ్రామపంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని సర్పంచ్ అభ్యర్థిని బొట్ల జయ అన్నారు. సర్పంచ్ స్థానాన్ని బీసీ మహిళకు కేటాయించగా, రిజర్వేషన్ అనుకూలించడంతో జయ పోటీలో నిలిచారు. కాగా, ఆమె భర్త ప్రసాద్ గతంలో ఎంపిటిసి, సర్పంచి, జెడ్పిటిసిగా బరిలో నిలిచి ఓటమి పాలయ్యారు. దీంతో మరోసారి తన అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి తన సతీమణి జయను పోటీలో దింపారు. కాగా, ప్రతిసారి ఓటమి చెందిన తనకు ఈసారి ఓటర్లలో సానుభూతి వ్యక్తం అవుతున్నందున భారీ మెజారిటీతో గెలుస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే గ్రామంలో ఇన్ని రోజులు ప్రజల మధ్యనే ఉంటూ వారి మంచి, చెడులలో పాలుపంచుకున్నానని, దీంతో ఓటర్లు తన వైపే మొగ్గు చూపుతున్నారని తెలిపారు. అలాగే సర్పంచిగా విజయం సాధిస్తే గ్రామంలోని ప్రధాన సమస్యలైన కోతులు, కుక్కల బెడద నుంచి శాశ్వత పరిష్కారం, జగ్గని ఒర్రె ప్రక్షాళన చేసే దిశగా చర్యలు, వారసంతలో సమస్యలు, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి గ్రామాన్ని విద్య, వైద్యంవంటి అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి జిల్లాలోనే మొదటి స్థానంలో నిలుపుతానని అన్నారు.

# భద్రాచలంలో భారీగా గంజాయి పట్టివేత

**-2025 సంవత్సరంలో ఇప్పటి వరకు సుమారు 30 కోట్ల రూపాయల విలువగల 6000 కేజీల గంజాయి పట్టివేత...**
**-నిందితులలో ముగ్గురి ఆస్తులు జాప్తు మరో ఇద్దరిపై పి.డి. యాక్టు...**

**భద్రాచలం, డిసెంబర్ 8.(మన వార్త ప్రతినిధి)** భద్రాచలం పట్టణ పోలీసులకు మరోసారి భారీ గంజాయి రవాణా బృందం చిక్కింది. అధికారి ఎస్.ఐ. సతీష్ నేతృత్వంలో పోలీసులు కూనవరం



రోడ్డుపై వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, ఆదివారం సాయంత్రం 7:20 ప్రాంతంలో అశోక్ లేలాండ్ వాహనం అనుమానాస్పదంగా కనిపించడంతో ఆపేందుకు ప్రయత్నించారు. అయితే డ్రైవర్ పారిపోనుచూ వాహనాన్ని వెనక్కి తిప్పడంతో పోలీసులు వెంబడించి పట్టుకున్నారు. వాహనాన్ని ఆర్‌టీఓ కార్యాలయం వద్దకు తీసుకొని తనిఖీ చేయగా, అందులో 110 ప్యాకెట్లలో నింపిన ప్రభుత్వ నిషేధిత గంజాయి బయటపడింది. మొత్తం 222.966 కిలోల బరువుతో ఉన్న గంజాయి విలువ సుమారు రూ.1,11,48,300గా అంచనా వేసినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు వాహనంతో పాటు గంజాయిని స్వాధీనం చేసుకొని, నాలుగు మందిని అరెస్ట్ చేశారు. అదనంగా ఈ గంజాయి విక్రయ కొనుగోలు దందాలో పాల్గొన్న ఇతరులపై కూడా కేసులు నమోదు చేశారు. అరెస్టు అయిన ముద్దాయిల వివరాలు:కూరపాటి బుచ్చయ్య ఏ మణి (39), హోటల్ వ్యాపారి, మోతుగూడెం, ఆంధ్రప్రదేశ్. కలుముల రమేష్ (26), కూలీ & వ్యాపారి, చొప్పుమామిడి, చింతూరు మండలం, ఆంధ్రప్రదేశ్. షేక్ షఫివుద్దిన్ ఏ అబ్దుల్ జాఫర్ (55), డ్రైవర్, బృందావన్ కాలనీ, టోలి చౌక్, హైదరాబాద్. మహమ్మద్ మోసిన్ (30), డ్రైవర్, సాలార్జంగ్ కాలనీ, హైదరాబాద్. పట్టుబడిన నిందితులను రిమాండ్‌కు తరలించి, కేసు దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం...

**-ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారంని నీరాజనాలు పట్టిన గ్రామస్తులు...**

**పెబ్బేరు.డిసెంబర్08 (మన వార్త ప్రతినిధి)**మొదటి విడత స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పెద్దమందడి మండలంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు.మణిగిల్ల, జగత్ పల్లి ,పెద్దమందడి, మోజెర్ల ,వెల్టూర్ ,అల్వాల, అమ్మపల్లి, స్కూల్ తండా, వీరాయపల్లి, చీకరు చెట్టు తండా, చిన్నమందడి, దొడగుంటపల్లి పామిరెడ్డిపల్లి, గ్రామాల్లో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం చేపట్టారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయా గ్రామాలకు వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు డప్పు వాయిద్యాలతో, నృత్యాలు చేస్తూ మంగళ హారతులతో ఘనంగా స్వాగతం పలికారు.ప్రచార కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో భారీ ర్యాలీలు నిర్వహించి ఆయా గ్రామాలలో కాంగ్రెస్ మద్దతుతో బరిలో నిలిచిన అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే గ్రామ ప్రజలకు సూచించారు.మరో 10 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంటుందని ఇప్పుడు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తేనే గ్రామాలలో పూర్తిస్థాయి అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ప్రతిపక్షాల అభ్యర్థులకు మీ అమూల్యమైన ఓటు వేసిన నిరుపయోగా అవుతుందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మాత్రమే మీ విలువైన ఓటును వేయాలని ఎమ్మెల్యే సూచించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక గ్రామాలలో ఇందిరమ్మ పాలన కొనసాగుతుందని ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు,ఉచిత విద్యుత్తు,మహిళలకు ఆర్టీసీ ప్రయాణం,మహిళలకు వడ్డీ లేని రుణాలు,రైతు భరోసా,సన్న వడ్లకు బోనస్,వరి ధాన్యం కొనుగోలు,మహిళా సంఘాల భాగస్వామ్యంతో ఆర్టీసీ బస్సుల కొనుగోలు విద్యా, వైద్యం, లాంటి అనేక సంక్షేమ పథకాలు చేపట్టిందని గ్రామాలలో నేడు కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అడుగున అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గ్రామాలు నిర్వీర్యం అయిపోయాయన్నారు. బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి పేరుతో గ్రామాలను పూర్తిగా దోచుకున్నారని మళ్లీ ఇప్పుడు అవకాశం ఇస్తే మన ఇండ్లలో ఉన్న సొత్తున సైతం దోసుకుంటారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ వారికి ఎక్కడ అవకాశం ఇవ్వొద్దని ఏమాత్రం అవకాశం ఇచ్చిన గ్రామాలను అభివృద్ధి ఆగిపోతుందని ఆయన సూచించారుఎమ్మెల్యేగా నేను ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఎంపీగా మల్లు రవి మరో 10 ఏళ్ళు ఉంటామని ప్రస్తుతం గ్రామ సర్పంచులు ఇతర పార్టీల వాళ్లు గెలిస్తే ఆ గ్రామాలకు ఒరిగేదేమీ లేదని అభివృద్ధి ఆగిపోతుంది తప్ప ఉపయోగముండదని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ప్రస్తుతం కొనసాగుతున్న గ్రామ సర్పంచి ఎన్నికల్లో గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించాలని ఆయన సూచించారు.కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు వెంకటస్వామి వేణుగోపాలకృష్ణ, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు సత్య రెడ్డి, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్దలు మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# సర్పంచ్ గా గెలిపించండి గ్రామాన్ని నా కుటుంబంగా చూసుకుంటా

**-సర్పంచ్ అభ్యర్థి బేగరి రాజు...**

**జహీరాబాద్, డిసెంబర్ 8 (మన వార్త):** తనను గ్రామ సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామ ప్రజలను తన కుటుంబ సభ్యులుగా భావించి ప్రజల ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తానని ఝాడీమల్కాపూర్ సర్పంచ్ అభ్యర్థి బేగరి (జేసిబి) రాజు మీడియాతో అన్నారు. జహీరాబాద్




నియోజకవర్గం మొగుడంపల్లి మండలం ఝాడిమల్కాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ మద్దతు తో పోటీ చేస్తున్నారు. ఎన్నికల అధికారులు తనకు కేటాయించిన కత్తెర గుర్తు కు ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని బేగరి రాజు కోరారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్య పై తనకు అవగాహన ఉన్నదని, ప్రజలు ఆశీర్వదించి ఓటు వేసి గెలిపిస్తే, అనంతరం తాను చేసే సేవా కార్యక్రమాలను ప్రకటించారు. గ్రామంలోని ఆడపడచు పెళ్ళి కానుక గా కుల మతాలకతీతంగా రూ.11,000/- లు నగదు, గ్రామంలో దురదృష్టవశాత్తు మరణించిన వారి కుటుంబానికి రూ. 2000/- లు ఆర్థిక సహాయం, నిరుద్యోగ ఆడపడుచులకు టైలరింగ్ శిక్షణ శిబిరం ఏర్పాటు, ప్రధాన కూడలిలో ఎల్ఈడి లైట్లను వేయించి, సిసి కెమరాల ఏర్పాటు చేయిస్తా అన్నారు. అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలతో పాటు, ఫించను ఇప్పించడం, ప్రతి 3 నెలలకు గ్రామ ప్రజల సమక్షంలో గ్రామ సభ ఏర్పాటు, సర్వ కుల, మత పండుగలకు రూ.5000/- నగదు ఆర్థిక సహాయం అందిస్తానని, పంచాయతి భవనం అభివృద్ధి చేసి ఉత్తమ గ్రామ పంచాయతిగా గ్రామాన్ని తీర్చి దిద్దుతానని హామి ఇస్తున్నానని అన్నారు. గ్రామంలో 18 సంవత్సరాలు నిండి పెళ్ళి చేసుకున్న యువతులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు వర్తింప చేస్తానన్నారు. అనారోగ్యం బారిన పడ్డ బాధిత పేదలకు సిఎం రిలీఫ్ ఫండ్ విడుదల చేయిస్తానని భరోసా ఇచ్చారు. గ్రామ యువకుల కొరకు క్రీడల సౌకర్యం ఏర్పాటు చేస్తానని, నాపై నమ్మకం ఉంచి సర్పంచ్ గా గెలిపించి గ్రామ అభివృద్ధి కొరకు నన్ను ఆశీర్వదించాలని బేగరి రాజు ఝాడీమల్కాపూర్ గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.


# తిమ్మాయపల్లి గ్రామ అభివృద్ధియే నా లక్ష్యం



**-సర్పంచ్ అభ్యర్థి దానబోయిన సత్తవ్వ- పోచయ్య...**


**బెజ్జంకి,డిసెంబర్ 8(మన వార్త రిపోర్టర్)**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని తిమ్మాయపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా దానబోయిన సత్తవ్వ-పోచయ్య కి ఎన్నికల్లో మీ యొక్క అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుపై వేసి సర్పంచ్ గా గెలిపించాలని కోరారు.ఈ సందర్బంగా సర్పంచ్ అభ్యర్థి దానబోయిన సత్తవ్వ- పోచయ్య మాట్లాడుతూ ఉమ్మడి గ్రామపంచాయతీ ఉన్నప్పుడు వార్డు సభ్యులుగా,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా విధులు నిర్వర్తించి, 15 సంవత్సరాల రాజకీయ చరిత్రలో గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ, నిత్యం ప్రజా సమస్యలే నెరవేర్చడం లక్ష్యంగా మీ గ్రామ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్న,మీ ఇంటి బిడ్డని ఆశీర్వదించి నన్ను గెలిపించాలని,గ్రామ ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటానని,మన గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి ఒక్క అవకాశం ఇచ్చి ప్రజలు నన్ను ఆశీర్వదించాలని కోరుకుంటున్నారు.

## ఏకగ్రీవంగా సర్పంచ్ గా ఎన్నుకోబడిన కాంగ్రెస్ పార్టీ నాయకులను సన్మానించిన మంత్రి-సీతక్క



**ములుగు జిల్లా డిసెంబర్8 మన వార్త ప్రతినిధి** సర్పంచ్ ను అభినందించి,పుష్పగుచ్ఛం అందించి,శాలువాతో సన్మానించారునిని ములుగు మండలంలోని కొత్తూరు గ్రామంలో,గ్రామపంచాయితీ ఎన్నికలలో భాగంగా,, కాంగ్రెస్ పార్టీ నాయకులు-గట్టి.సుదర్శన్ ని గ్రామంలోని ప్రజలందరూ ఏకగ్రీవం చేయగాములుగు జిల్లా కేంద్రంలోనీ,క్యాంపు కార్యాలయంనందు తెలంగాణా రాష్ట్ర పంచాయితీరాజ్,గ్రామీణాభివృద్ధి,స్త్రీ-శిశు సంక్షేమశాఖ మంత్రిదనసరి.అనసూయ(సీతక్క) సుదర్శన్ ని సన్మానించి,పుషగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.నిఈ కార్యక్రమంలో భాగంగానియూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్-బండి.మధు,గ్రామ ప్రధాన కార్యదర్శి-ఇండ్ల.రవి,యాపలగడ్డ పెద్దమనిషి-గడ్డి.మల్లయ్య మరియు గ్రామంలోని సీనియర్ నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిపిఐ అభ్యర్థి మందడపు రాణిని గెలిపించండి



**ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావునిని మధిర,డిసెంబర్8( మన వార్త):** మధిర మండల లోని మల్లారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సిపిఐ అభ్యర్థిని మందడపు రాణిని అఖండ మెజార్టీతో గెలిపించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రజలను అభ్యర్థించారు. సోమవారం గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు , జిల్లా నేతలతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటి ప్రచారంలో పాల్గొని మందడపు రాణిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గతంలో మల్లారం ఎంపీటీసీగా గ్రామ అభివృద్ధికి సిపిఐ జిల్లా నాయకులు అమరజీవి కామ్రేడ్ మందడపు నాగేశ్వరావు సేవలను కొనియాడారు. కాంగ్రెస్ బలపరిచిన సిపిఐ అభ్యర్థిని గెలిస్తేనే గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. గ్రామ అభివృద్ధికి భర్త అడుగుజాడల్లో నడుస్తూ సర్పంచ్ గా పోటీ చేస్తున్న మందడపు రాణి గెలుపుతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు, మధిర మండల కార్యదర్శి ఓట్ల కొండలరావు, ఇతర జిల్లా నాయకులు మండల నాయకులు, కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారం చేస్తున్న వార్డ్ మెంబర్ అభ్యర్థి శర్దని యాదమ్మ



**–పాములపర్తి 11వ వార్డు అభ్యర్థినిశర్దని యాదమ్మ...**

**సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 8, మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామ 11 వార్డు అభ్యర్థిగా శర్దని యాదమ్మ పోటీ చేస్తున్న, యాదమ్మ మాట్లాడుతూ ముందుగా పాములపర్తి గ్రామస్తులకు నమస్కారం తెలియజేస్తూ11వ వార్డు ప్రజలు నన్ను ఆశీర్వదించాలని నాకు కేటాయించిన స్టూల్ గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపిస్తారని కోరుకుంటూ అలాగే సర్పంచ్ అభ్యర్థిగా పోటీ దుబ్బాసి భవాని, బాలకిషన్ కు గ్రామస్తులు అందరూ ఓటు వేసి అఖండ విజయం అందించాలని కోరుకుంటూ గ్రామ అభివృద్ధి మా ధ్యేయం అని అన్నారు.

## ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బయనగిరి సుధారాణి

**పెబ్బేరు.డిసెంబర్08 (మన వార్త ప్రతినిధి)** గ్రామ అభివృద్ధి కోసం మీ ముందుకు వచ్చానని,నా భర్త రాంచంద్రారెడ్డి సహకారంతో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆశీస్సులతో నిస్వార్థంగా గ్రామ



అభివృద్ధి కోసం కృషి చేస్తామని పెబ్బేరు మండలం రంగాపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థి బయనగిరి సుధారాణి అన్నారు. రంగాపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బయనగిరి సుధారాణి పోటీలో ఉన్నారు. సోమవారం రంగాపురం గ్రామంలో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థిగా ఆమె మాట్లాడుతూ డిసెంబర్ 17వ తేదీన జరగనున్న గ్రామపంచాయతీ మూడో విడత ఎన్నికలలో పెబ్బేరు మండలం రంగాపురం గ్రామపంచాయతీ నుండి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉన్నానని గ్రామ ప్రజలందరూ ఓటు వేయాలని,గ్రామ అభివృద్ధి కోసం మీ ముందుకు వచ్చానని,నిస్వార్థంగా గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు.అందరికీ అందుబాటులో ఉంటానని,ప్రజా సమస్యల పట్ల అనుభవం,పనిచేసే తత్వం, సమాజసేవే లక్ష్యంగా ముందుకు సాగుతామని అన్నారు. గ్రామ సర్పంచ్ గా అవకాశం ఇస్తే గ్రామానికి ప్రభుత్వం నుండి వచ్చే నిధులు గ్రామస్తుల సమక్షంలో చర్చించి ఏ పనులకు కేటాయించాలో నిర్ణయం తీసుకుంటానని గ్రామ ప్రజలకు హామీ ఇస్తున్నానని తెలిపారు. గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. గ్రామస్తులు అందరూ ముఖ్యంగా యువత మీ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు.

## ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న సర్పంచ్ అభ్యర్థి దుబ్బాసి భవాని, బాలకిషన్

**సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 8, ( మన వార్త ప్రతినిధి )**సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలం పాములపర్తి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా దుబ్బాసి భవాని, బాలకిషన్, పోటీలో ఉన్నారు. సోమవారం




నాడు పాములపర్తి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థిగా దుబ్బాసి భవాని, బాలకిషన్, మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ బ్యాట్ గుర్తు పై ఓటు వేయాలని, గ్రామ అభివృద్ధి కోసం మీ ముందుకు వచ్చానని, నిస్వార్థంగా గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. అందరికీ అందుబాటులో ఉంటానని, ప్రజా సమస్యల పట్ల అనుభవం, పనిచేసే తత్వం, సమాజసేవే లక్ష్యంగా ముందుకు సాగుతామని అన్నారు. గ్రామ సర్పంచ్ గా అవకాశం ఇస్తే గ్రామానికి ప్రభుత్వం నుండి వచ్చే నిధులు గ్రామస్తుల సమక్షంలో చర్చించి ఏ పనులకు కేటాయించాలో నిర్ణయం తీసుకుంటానని గ్రామ ప్రజలకు హామీ ఇస్తున్నానని తెలిపారు. గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. గ్రామస్తులు అందరూ ముఖ్యంగా యువత మీ అమూల్యమైన ఓటు బ్యాట్ గుర్తు పై వేసి మమ్మల్ని ఆశీర్వదించాలని కోరారు.

## ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న సర్పంచ్ అభ్యర్థి దుబ్బాసి సుమలత, మహేష్





**–గ్రామ అభివృద్ధి, ప్రజాసేవే లక్ష్యం –దుబ్బాసి సుమలత, మహేష్...**

**సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 8, ( మన వార్త ప్రతినిధి )**సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలం పాములపర్తి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా దుబ్బాసి సుమలత, మహేష్, పోటీలో ఉన్నారు. సోమవారం నాడు పాములపర్తి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి దుబ్బాసి సుమలత,మహేష్, మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ కత్తెర గుర్తు పై ఓటు వేయాలని, గ్రామ అభివృద్ధి కోసం మీ ముందుకు వచ్చానని, నిస్వార్థంగా గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. అందరికీ అందుబాటులో ఉంటానని, ప్రజా సమస్యల పట్ల అనుభవం, పనిచేసే తత్వం, సమాజసేవే లక్ష్యంగా ముందుకు సాగుతామని అన్నారు. గ్రామ సర్పంచ్ గా అవకాశం ఇస్తే గ్రామానికి ప్రభుత్వం నుండి వచ్చే నిధులు గ్రామస్తుల సమక్షంలో చర్చించి ఏ పనులకు కేటాయించాలో నిర్ణయం తీసుకుంటానని గ్రామ ప్రజలకు హామీ ఇస్తున్నానని తెలిపారు. గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. గ్రామస్తులు అందరూ ముఖ్యంగా యువత మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తు పై వేసి మమ్మల్ని ఆశీర్వదించాలని కోరారు.

## ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న సర్పంచ్ అభ్యర్థి ముత్యాల దివ్య,మహేష్

**–గ్రామ అభివృద్ధి, ప్రజాసేవే లక్ష్యం – ముత్యాల దివ్య, మహేష్...**

**సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 8, ( మన వార్త ప్రతినిధి )**సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండల్ కాసులబాద్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ముత్యాల దివ్య,మహేష్ పోటీలో ఉన్నారు. సోమవారం నాడు



కాసులబాద్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థిగా ముత్యాల దివ్య, మహేష్ మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ వాలీబాల్ గుర్తు పై ఓటు వేయాలని, గ్రామ అభివృద్ధి కోసం మీ ముందుకు వచ్చానని, నిస్వార్థంగా గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. అందరికీ అందుబాటులో ఉంటానని, ప్రజా సమస్యల పట్ల అనుభవం, పనిచేసే తత్వం, సమాజసేవే లక్ష్యంగా ముందుకు సాగుతామని అన్నారు. గ్రామ సర్పంచ్ గా అవకాశం ఇస్తే గ్రామానికి ప్రభుత్వం నుండి వచ్చే నిధులు గ్రామస్తుల సమక్షంలో చర్చించి ఏ పనులకు కేటాయించాలో నిర్ణయం తీసుకుంటానని గ్రామ ప్రజలకు హామీ ఇస్తున్నానని తెలిపారు. గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. గ్రామస్తులు అందరూ ముఖ్యంగా యువత మీ అమూల్యమైన ఓటు వాలీబాల్ గుర్తు పై వేసి మమ్మల్ని ఆశీర్వదించాలని కోరారు.

## గ్రామ అభివృద్ధి, ప్రజాసేవే లక్ష్యం – తాడెం సత్యలక్ష్మి, గణేష్




**–ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న సర్పంచ్ అభ్యర్థి తాడెం సత్యలక్ష్మి...**

**సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 8, ( మన వార్త ప్రతినిధి)**సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామ సర్పంచ్ బిజెపి అభ్యర్థిగా తాడెం సత్యలక్ష్మి, గణేష్ పోటీలో ఉన్నారు. సోమవారం నాడు పాములపర్తి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి తాడెం సత్యలక్ష్మి, గణేష్, మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ ఉ ంగరం గుర్తు పై ఓటు వేయాలని, గ్రామ అభివృద్ధి కోసం మీ ముందుకు వచ్చానని, నిస్వార్థంగా గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. అందరికీ అందుబాటులో ఉంటానని, ప్రజా సమస్యల పట్ల అనుభవం, పనిచేసే తత్వం, సమాజసేవే లక్ష్యంగా ముందుకు సాగుతామని అన్నారు. గ్రామ సర్పంచ్ గా అవకాశం ఇస్తే గ్రామానికి ప్రభుత్వం నుండి వచ్చే నిధులు గ్రామస్తుల సమక్షంలో చర్చించి ఏ పనులకు కేటాయించాలో నిర్ణయం తీసుకుంటానని గ్రామ ప్రజలకు హామీ ఇస్తున్నానని తెలిపారు. గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. గ్రామస్తులు అందరూ ముఖ్యంగా యువత మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తు పై వేసి మమ్మల్ని ఆశీర్వదించాలని కోరారు.

## ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న సర్పంచ్ అభ్యర్థి శ్రీగిరిపల్లి మౌనిక, నాగరాజు




**–గ్రామ అభివృద్ధి, ప్రజాసేవే లక్ష్యం – శ్రీగిరిపల్లి మౌనిక,నాగరాజు...**

**సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 8, ( మన వార్త ప్రతినిధి )**సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలం పాములపర్తి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా శ్రీగిరిపల్లి మౌనిక, నాగరాజు, పోటీలో ఉన్నారు. సోమవారం నాడు పాములపర్తి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి శ్రీగిరిపల్లి మౌనిక, నాగరాజు , మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ వాలీబాల్ గుర్తు పై ఓటు వేయాలని, గ్రామ అభివృద్ధి కోసం మీ ముందుకు వచ్చానని, నిస్వార్థంగా గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. అందరికీ అందుబాటులో ఉంటానని, ప్రజా సమస్యల పట్ల అనుభవం, పనిచేసే తత్వం, సమాజసేవే లక్ష్యంగా ముందుకు సాగుతామని అన్నారు. గ్రామ సర్పంచ్ గా అవకాశం ఇస్తే గ్రామానికి ప్రభుత్వం నుండి వచ్చే నిధులు గ్రామస్తుల సమక్షంలో చర్చించి ఏ పనులకు కేటాయించాలో నిర్ణయం తీసుకుంటానని గ్రామ ప్రజలకు హామీ ఇస్తున్నానని తెలిపారు. గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. గ్రామస్తులు అందరూ ముఖ్యంగా యువత మీ అమూల్యమైన ఓటు వాలీబాల్ గుర్తు పై వేసి మమ్మల్ని ఆశీర్వదించాలని కోరారు.

## అంతర్జాతీయ స్థాయిలో తెలుగు సంస్కృతి, సాహితికి గుర్తింపుకు కృషి

**–ఢిల్లీ వేదికగా పలు రంగాల్లో విశేష కృషి చేసిన వారికి అవార్డుల ప్రదానోత్సవం తెలుగు సంస్కృతి సాహితి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహణ...**

**మంచిర్యాల, డిసెంబర్ 08 (మన వార్త ప్రతినిధి):**అంతర్జాతీయ స్థాయిలో తెలుగు సంస్కృతి, సాహిత్యం తో పాటు దేశ సంస్కృతి, సంప్రదాయాలను మరింత ప్రపంచ వ్యాప్తం చేయడం తోపాటు తెలుగు ప్రజలతో పాటు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల ప్రతిభ గల




వ్యక్తుల ప్రతిభాపాటవాలను ప్రపంచవ్యాప్తంగా వెలుగులోకి తీసుకురావడం కోసం తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్ నిరంతరం కృషి చేస్తుందని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మాచవరం గౌరీ శంకర్ తెలిపారు. అంతర్జాతీయ సేవా సంస్థ తెలుగు సంస్కృతి సాహితి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం దేశ రాజధాని న్యూఢిల్లీ లోని రాష్ట్రీయ ఏక్తా సమితిలో భాగమైన ఎన్ఎం కేంద్రంలో వివిధ రంగాలలో విశేష కృషిచేసిన వారిని పలు పురస్కారాలతో ఘనంగా సత్కరించారు. తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మాచవరం గౌరీ శంకర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఢిల్లీ కి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ చిర్రావూరి ఓంకారా చారి, అసిస్టెంట్ ప్రొఫెసర్ మోహినీ కిషోర్, న్యూఢిల్లీ చెందిన ఐసిఎస్ఎస్ఆర్ డైరెక్టర్ షరవూ డాక్టర్ నాగరాజా చారీ, రాష్ట్రంలోని మంచిర్యాలకు చెందిన డాక్టర్ బొడ్డు వైష్ణవి ని లు హాజరై, అవార్డు గ్రహీతలకు, పురస్కారాలు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వివిధ రంగాలకు చెందిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, ఒరిస్సా, ఢిల్లీ తదితర రాష్ట్రాలకు చెందిన వారిని వివిధ పురస్కారాలతో ఘనంగా సత్కరించి, శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ విభాగంలో జిల్లా కు చెందిన జర్నలిస్టులు జాడ క్రాంతి కుమార్, మహమ్మద్ ఖాసీం లను లెజండ్రి పురస్కారాలతో సత్కరించగా, సామాజిక సేవా విభాగంలో జిల్లాకు చెందిన బత్తుల సరిత ను గ్లోబల్ ఎక్స్ లెన్స్ పురస్కారం అందించారు. విద్యారంగానికి సంబంధించి ఉన్నత విద్యను అభ్యసించిన డాక్టర్ బొడ్డు వైష్ణవి ని ఐకానిక్ పురస్కారంతో ఘనంగా సత్కరించి, జ్ఞాపకాలు అందజేశారు. ఈ సందర్భంగా అతిథులు, అవార్డు గ్రహీతలు, పలువురు వక్తులు మాట్లాడుతూ, తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్ నిర్వహిస్తున్న కార్యక్రమాలను కొనియాడుతూ, వారి కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

# చేబర్తి గ్రామ అభివృద్ధే నా లక్ష్యం



**–సర్పంచ్ అభ్యర్థి లింగని మల్లేష్...**

**సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 8,( మన వార్త ప్రతినిధి )**సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల పరిధిలోని చేబర్తి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా లింగని మల్లేష్ పోటీలో ఉన్నారు. సోమవారం నాడు చేబర్తి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ లేడీస్ పర్సు గుర్తు పై ఓటు వేయాలని,గ్రామ అభివృద్ధి కోసం మీ ముందుకు వచ్చానని,నిస్వార్థంగా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.ఎల్లపుడు గ్రామ ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని,ప్రజా సమస్యల పట్ల అనుభవం,పనిచేసే తత్వం,సమాజసేవే లక్ష్యంగా ముందుకు సాగుతామని అన్నారు.గ్రామంలో ఇంటింటి ప్రచారానికి వెళ్ళినప్పుడు ప్రజలందరూ సానుకూలంగా స్పందిస్తున్నారని,అధిక మెజారిటీతో గెలవబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు.గ్రామంలో పెండింగ్ లో ఉన్న పనులను అన్నింటిని పూర్తి చేసి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి జిల్లాలోనే ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.గ్రామస్తులు అందరూ పార్టీలకు అతీతంగా,ముఖ్యంగా యువత మీ అమూల్యమైన ఓటు లేడీస్ పర్స్ గుర్తు పై వేసి మమ్మల్ని ఆశీర్వదించాలని యువతకు ఒక్క అవకాశం ఇచ్చి తనని గెలిపించాలని కోరారు.

## ప్రజల మధ్య ఉండే మనుషులం సర్పంచ్ గా గెలిపించండి



**–హుగ్గెల్లి రాములు జహీరాబాద్, డిసెంబర్ 8 (మన వార్త):** గత 40 సంవత్సరాలుగా ప్రజల మధ్య ఉంటూ, ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ జీవిస్తున్న తన కుటుంబ సభ్యురాలు మర్పల్లి గొల్ల లక్ష్మీ ని హుగ్గెల్లి గ్రామ సర్పంచ్ గా గెలిపించాలని ప్రజా నాయకుడు మర్పల్లి గొల్ల (హుగ్గెల్లి) రాములు ఆ గ్రామ ప్రజలను కోరారు. ప్రత్యర్థులు ఆశ చూపే ప్రలోభాలకు లోనై మోసపోవద్దని, మర్పల్లి గొల్ల లక్ష్మీకి కేటాయించిన బ్యాటు గుర్తుకు ఓటు వేసి సర్పంచ్ గా ఎన్నుకుని హుగ్గెల్లి గ్రామ అభివృద్ధికి సహకరించాలని రాములు గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఓటు కొరకు వాగ్దానాలు చేసి ప్రజలను మోసం చేయలేమని, గెలిచినా, ఓడినా మేము నిత్యం ప్రజల మధ్య ఉండే వాళ్ళమని అభిమానులతో కలిసి ఇంటింటికి తిరిగి ఓటర్లకు భరోసా ఇస్తున్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఇద్దరికీ, జైలు శిక్ష

**–మద్యం సేవించి వాహనాలు నడిపిన (11) మందికి 1,01,000/- జరిమానా...**

**గజ్వేల్ డిసెంబర్ 08 మన వార్త ప్రతినిధి** గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, మరియు ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా 13 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని




బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా లిఈరోజు గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీమతి స్వాతి గౌడ్, మేడమ్ గారి ముందు హాజరుపరచగా విచారణ చేసి (11) మందికి 1,01,000/- రూపాయల జరిమానా,(02) వ్యక్తులకు ఒక వ్యక్తికి 03 రోజుల జైలు శిక్ష, ఒక వ్యక్తికి 02 రోజుల జైలు శిక్ష విధించారునిఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మురళి మాట్లాడుతూనిరోడ్డు ప్రమాదాల నివారణ గురించి మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని కట్టడి చేయడానికి, ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వారికి ప్రమాదం మరియు రోడ్డుపై వెళ్లే ఇతర వాహనదారులకు కూడా ప్రమాదమని ప్రమాదాల నివారణ గురించి మాత్రమే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్లో పట్టుబడిన వారిని కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ గారు విచారణ జరిపి 10 వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. పదివేల రూపాయలు కట్టడం వల్ల మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ప్రజల్లో వాహనదారుల్లో అవగాహన రావడం జరుగుతుందన్నారు.నిరోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. యం. మురళిని గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్

## ఈవిఎం గోదాము వద్ద పటిష్టమైన బందోబస్తు చర్యలు

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీవక్...**

**మంచిర్యాల, డిసెంబర్ 08 (మన వార్త ప్రతినిధి):**ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు భద్రపరిచిన



గోదాము వద్ద పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల ఈవిఎం గోదామును జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి సందర్శించి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదాము వద్ద పోలీసు సిబ్బంది సమన్వయంతో పటిష్టమైన బందోబస్తు చేపట్టడంతో పాటు 24 గంటలు సిసి కెమెరాల ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. భద్రత సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలుపుతూ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పిడిచేడ్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించిన సర్పంచ్ అభ్యర్థి అశోక్ రెడ్డి



**-గ్రామ అభివృద్ధే లక్ష్యం – అశోక్ రెడ్డి...**

**గజ్వేల్ డిసెంబర్ 08 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం పిడిచేడ్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పెద్దిరెడ్డి అశోక్ రెడ్డి సోమవారం పిడిచేడ్ గ్రామంలో ఇంటింటి ప్రచారం ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మద్దతుతో గ్రామ అభివృద్ధి కోసం మీ ముందుకు వచ్చానని, నిస్వార్థంగా గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తామని అన్నారు. అందరికీ అందుబాటులో ఉంటానని, ప్రజా సమస్యల పట్ల అనుభవం, పనిచేసే తత్వం, సమాజసేవే లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలిపారు. పిడిచేడ్ గ్రామ ప్రజలందరూ ఉంగరం గుర్తుపై ఓటు వేసి అలాగే మా వార్డ్ మెంబర్లకు కేటాయించిన గుర్తులకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## ప్రజా సేవకే నా జీవితం అంకితం – మల్లం సుమతి

**-కొల్గూర్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించిన సర్పంచ్ అభ్యర్థి మల్లం సుమతి...**

**గజ్వేల్ డిసెంబర్ 08 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం కోల్గూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా మల్లం సుమతి రాజు సోమవారం నాడు కోల్గూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత నేత మల్లం రాజు ఆశయాలను



కొనసాగించడానికి రాజకీయాల్లోకి వచ్చానని, గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని ఈ విషయం గ్రామ ప్రజలందరికీ తెలుసని అన్నారు. ఇంకా ఏమైనా మిగిలి ఉన్న అభివృద్ధి పనులను సర్పంచ్ గా తనను గెలిపిస్తే పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలందరికీ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని, నిస్వార్థంగా గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పట్ల అనుభవం, పనిచేసే తత్వం, ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగుతానని తెలిపారు. ప్రభుత్వం నుండి గ్రామానికి నిధులు తెచ్చి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని అన్నారు. కోల్గూర్ గ్రామ ప్రజలందరూ ముఖ్యంగా యువత, మహిళలు పార్టీలకతీతంగా మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుపై వేసి, అలాగే మా వార్డ్ మెంబర్ అభ్యర్థులకు కేటాయించిన గుర్తులకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించగలరని కోరారు. అనంతరం దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ కోల్గూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మల్లం సుమతి రాజుకు తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నమని, మల్లం సుమతి రాజు విద్యావంతురాలని, ఎమ్మెల్యే, ఎంపీలతో చర్చించి గ్రామానికి కావాల్సిన నిధులు తెచ్చి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తుందని అన్నారు. కోల్గూర్ గ్రామ ప్రజలందరూ గ్రామ సర్పంచిగా మల్లం సుమతి రాజుకి కేటాయించిన కత్తెర గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## కంట్రోల్ రూమ్ ను తనిఖీ చేసిన జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు



**రాజన్న సిరిసిల్ల, మన వార్త డిసెంబర్ – 08**జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్, మీడియా సెంటర్ ను జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు రవి కుమార్ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మీడియా సెంటర్ లో సంబంధిత రిజిస్టర్లు పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కంట్రోల్ రూమ్ లో ఫిర్యాదుల రిజిస్టర్ పరిశీలించి, వివరాలు తెలుసుకున్నారు. పరిశీలనలో కంట్రోల్ రూమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీఓ కార్యాలయం పరిశీలించిన జిల్లా వ్యయ పరిశీలకులు



**రాజన్న సిరిసిల్ల, మన వార్త డిసెంబర్ – 08**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఎంపీడీఓ, గ్రామ పంచాయతీ కార్యాలయాలను జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు రాజ్ కుమార్ సోమవారం పరిశీలించారు. ఎల్లారెడ్డిపేట ఎంపీడీఓ, వెంకటాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయాలను పరిశీలించారు. అక్కడ అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి నవీన్, భారతి, ఎంపీడీఓ సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## డిస్ట్రిబ్యూషన్ కేంద్రం పరిశీలించిన అదనపు కలెక్టర్



**-ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ...**

**రాజన్న సిరిసిల్ల, మన వార్త డిసెంబర్ – 08** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కోనరావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేయనున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రం పరిశీలించి అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సోమవారం పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంను సందర్శించారు. అక్కడి నుంచి నేరుగా తహసీల్ కార్యాలయానికి చేరుకొని భూ భారతి, సాదా బైనామా దరఖాస్తులపై ఆరా తీశారు. కోనరావుపేట మండలం మల్కపేట, కోనరావుపేట, నిజామాబాద్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పరిశీలించారు. ధాన్యం కొనుగోళ్లు, తరలింపు తదితర అంశాలపై ఆరా తీశారు. పరిశీలనలో తహసీల్దార్ వరలక్ష్మి, ఎంపీడీఓ స్నిగ్ధ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో వసతులు పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్

**-పోస్టల్ బ్యాలెట్ కేంద్రం తనిఖీ...**

**-ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన...**

**రాజన్న సిరిసిల్ల, మన వార్త డిసెంబర్ –08** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ గ్రామ పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో



వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గల పోలింగ్ కేంద్రాలను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ సోమవారం పరిశీలించారు. ఆయా కేంద్రాల్లో కల్పించిన వసతులపై ఆరా తీసి, అధికారులకు సూచనలు చేశారు. పోలింగ్, కౌంటింగ్ కు పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని, ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పాఠశాలలోని విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యసనా సామర్థ్యాలను పరిశీలించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం, వసతుల తీరును అడిగి తెలుసుకున్నారు. వేములవాడ అర్బన్ ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. కేంద్రంలో కల్పించిన సౌకర్యాలు, ఏర్పాట్లపై సంబంధిత అధికారులను అడిగి ఇంచార్జి కలెక్టర్ తెలుసుకున్నారు. ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. ధాన్యం నిలువలు పరిశీలించి, సేకరణ, తరలింపు గురించి అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ట్యాబ్ ఎంట్రీ, తదితర అంశాలపై ఆరా తీశారు. నిపరిశీలనలో వేములవాడ ఆర్డీఓ రాధాబాయి, తహసీల్దార్ విజయ ప్రకాష్ రావు, ఎంపీడీఓలు శ్రీనివాస్, కీర్తన, తదితరులు పాల్గొన్నారు.

## అధికార కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుందాం అభివృద్ధి చేయించుకుందాం

**వెంకటాపూర్ రామప్ప డిసెంబర్8 మన వార్త ప్రతినిధి** తెలంగాణా రాష్ట్ర పంచాయితీరాజ్,గ్రామీణాభివృద్ధి,స్త్రీ–శిశు సంక్షేమశాఖ మంత్రి.ఐతీ,,దనసరి.అనసూయ(సీతక్క) ఆదేశాలమేరకు,జిల్లా అధ్యక్షులు–పైడాకుల.అశోక్



సూచనలమేరకు,,వెంకటాపూర్(రామప్ప)మండలంలోని నారాయణగిరిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి–అన్నె.శ్రీనివాస్ గెలుపుకొరకై, కాంగ్రెస్ పార్టీ దిశానిర్దేశం అందించటానికై ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్నబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు–బైరెడ్డి.భగవాన్ రెడ్డి .ఈ సందర్భంగా మాట్లాడుతూ,,, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది మన ప్రభుత్వం అందిస్తున్న ప్రతి ఒక్క పథకాన్ని ప్రజల మధ్యలోకి తీసుకుని వెళ్లి,ప్రచారం చేస్తూ మనం చేసే అభివృద్ధిని గడప–గడపకు చేరేవిధంగా అందరూ ప్రచారంలో ఉత్సాహాన్ని నిపుకుని,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపును సొంతం చేసుకునే విధంగా కృషిచేయాలని ముఖ్యనాయకులకు దిశానిర్దేశాన్ని అందించారు.నిఈ కార్యక్రమంలో భాగంగా వారితోపాటు,,,మాజీ సర్పంచ్–మాడ.ప్రకాష్,ఉపసర్పంచ్–కోరె.భిక్షపతి,సీనియర్ నాయకులు మట్ల.ప్రతాప్ రెడ్డి,గుర్రాల.శ్రీనివాస్ రెడ్డి,మోరె.సూరి మరియు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ములుగు జిల్లా డిసెంబర్8 మన వార్త ప్రతినిధి** బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా తోడుగా నిలుస్తుందిని తెలంగాణా రాష్ట్ర పంచాయితీరాజ్,గ్రామీణాభివృద్ధి,స్త్రీ–శిశు సంక్షేమశాఖ మంత్రివర్యులు–శ్రీమతి.ఐతీ,,దనసరి.అనసూయ(సీతక్క) ఆదేశాలమేరకు,జిల్లా అధ్యక్షులు–పైడాకుల.అశోక్ సూచనలమేరకు,,ములుగు మండలంలోని,బండారుపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్–అక్కల.రఘోత్తం కి 1,75,000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.నిఆ కార్యక్రమంలోయూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు–కుక్కల.నాగరాజు,గ్రామ కమిటీ అధ్యక్షులు–నెల్లుట్ల.రాజన్న,మాజీ సర్పంచులు–కక్కర్ల.అశోక్,జంగిరాల.దేవయ్య మరియు అప్పని వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అబాకస్ పోటీలలో వాణినికేతన్ మెరుపు...




**ఇల్లంతకుంట,డిసెంబర్ 08 ( మన వార్త ప్రతినిధి ):**జోనల్ లెవెల్ అబాకస్ పోటీల్లో వాణినికేతన్ హైస్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ ప్రదర్శించారు.విశ్వం ఎడ్యుటెక్ ఆధ్వర్యంలో ఆదివారం కరీంనగర్లో జరిగిన ఈ పోటీల్లో మంద మెగాన్ష్,నంది రిశ్విత,తీగల శాన్విక, మామిడి అరవింద్లు విజేతలుగా నిలిచి తమ ప్రతిభను చాటుకున్నారు.అదే పోటీల్లో గాజుల మహేష్ బాబు,దూది అద్విత్ రెడ్డి,లింగంపల్లి దేవాన్ష్,అన రాశి సురేఖ,వజ్జపల్లి యాగ్నిక,గూడెల్లి ఆరుశ్,ఈదుల చిద్విలాసిని,ఎలుక సహస్ర,గడ్డమీది శ్రీ వైజ్ఞిక,సిరికొండ రిత్విక్, బిల్లవేణి దీక్షిత్,బొమ్మకంటి రక్షిత్ రెడ్డి,కుక్కల హిమశ్రీలు కూడా మంచి ప్రతిభ కనబరిచి బహుమతులు అందుకున్నారు.విద్యార్థుల ఈ విజయంపై పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట్ల శ్రీనివాస్ రెడ్డి,ప్రిన్సిపల్ శ్రీనిధి,అబాకస్ ఉపాధ్యాయులు రాజు,రమేష్,రాజు,సుమంగళిలతో పాటు ఇతర ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

# ఆదరించి ఆశీర్వదించండి...



**-అభివృద్ధి లక్ష్యంగా సేవలను అందిస్తా ...**
**-చింతలపల్లి గ్రామపంచాయతీ 7వ వార్డు అభ్యర్థి అడ్డూరి అనిల్...**
**-ఏడవ వార్డులోని ఎటువంటి సమస్యనైనా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు...**

**ఎల్కతుర్తి డిసెంబర్ 8 మనవార్త ప్రతినిధి** ఎల్కతుర్తి మండలంలోని చింతలపల్లి గ్రామపంచాయతీ ఏడో వార్డు నుంచి అడ్డూరి అనిల్ తమ నామినేషన్‌ను నవంబర్ 29న దాఖలు చేశారు. స్థానిక సమస్యలపై ఎల్లప్పుడూ స్పందిస్తూ, గ్రామ అభివృద్ధి కోసం కృషి చేయాలనే సంకల్పంతో ఎన్నికల్లో పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు.నిఅడ్డూరి అనిల్ విద్యావంతుడిగా, యువ నాయకుడిగా గ్రామంలో మంచి గుర్తింపు పొందారు. ప్రజల సమస్యలను నేరుగా ప్రశ్నించగల ధైర్యం, కలిగిన వ్యక్తి, సమాజంపై అవగాహన కలిగిన వ్యక్తి, సమస్యల పరిష్కారానికి అధికారులను సంప్రదించే వరకు చొరవ తన వ్యక్తిత్వంలో భాగమని అనిల్ పేర్కొన్నారు. ప్రచారంలో భాగంగా అనిల్ మాట్లాడుతూ "7వ వార్డు అభివృద్ధి, పారదర్శకత, ప్రజలకు అందుబాటులో ఉండే సేవలు నా ప్రాధాన్యత. ప్రజలు నాపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టేందుకు కృషి చేస్తాను" అని అన్నారు. అనంతరం ఏడవ వార్డు ప్రజలారా యువ నాయకత్వానికి మీ అమూల్యమైన ఓటు" గౌను"గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని ఏడవ వార్డు ప్రజలను కోరుకున్నారు.

# పట్టణంలో జోరుగా ఓట్ చోర్ పై సంతకాల సేకరణ

**మందమర్రి, డిసెంబర్ 08 (మన వార్త ప్రతినిధి):**కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ పిలుపు మేరకు కాంగ్రెస్ నాయకులు ఓట్ చోర్ పై పట్టణంలోని 24 వార్డులలో జోరుగా సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్ మాట్లాడుతూ, దేశ వ్యాప్తంగా ఓట్ చోర్ జరుగుతుందని, దీనిని రాహుల్ గాంధీ ఆధారాలతో నిరూపించడం జరిగిందని గుర్తు చేశారు. బిజెపి ప్రభుత్వం అన్ని రాష్ట్రాల్లో ఓట్ చోరీ చేస్తుందన్నారు. ప్రజల నాడిని దొంగలించడం తప్ప మరొకటి కాదని, ఓట్ల దొంగతనాన్ని ప్రతి



ఒక్కరూ అడ్డుకోవాలని తెలిపారు. జాతీయ బీసీ సంఘం నాయకులు పెద్దపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు విలువైందని, అలాంటి ఓట్లను చోరీ చేయడం సరైనది కాదని, ఇలాంటివి మానుకోవాలని సంతకం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి జమీల్, నాయకులు మంకు రమేష్, మాయ తిరుపతి, సోత్కు ఉదయ్, ఎండి సుకూర్, అందుగుల లక్ష్మణ్, చేగొండ శంకరయ్య, నూతి అంజి, హృదయ రాజ్, చిప్పకుర్తి శశి, పెద్దిరాజు సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# క్వింటాల్ పత్తి గరిష్ఠ ధర రూ 7,300..



**జమ్మికుంట, డిసెంబర్ 08( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో క్వింటాల్ పత్తికి సోమవారంని రూ 7,300 పలికింది. 68 వాహనాలలో 546 క్వింటాల విడి పత్తిని రైతులు అమ్మకానికి తీసుకువచ్చారు.నిమోడల్ ధర రూ 7100, కనిష్ట ధర రూ. 6500 లకు వ్యాపారస్తులు కొనుగోలు చేసినట్లు ఇన్చార్జి కార్యదర్శి రాజా తెలిపారు. క్రయవిక్రయాలను మార్కెట్ చైర్ పర్సన్ స్వప్నా సదానందం పరిశీలించారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఒక వ్యక్తికి జైలు శిక్ష

**-సిద్దిపేట ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 10 మందికి ₹1,02,000/- రూపాయల జరిమానా...**

**సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 8, ( మన వార్త ప్రతినిధి)**సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, ముగ్గ వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా సోమవారం సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 10మందికి ₹1,02,000/- రూపాయల జరిమాన, ఒక వ్యక్తికి 03 రోజుల జైలు శిక్ష విధించారు,నినిఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుపడ్డ వాళ్ల కి పదివేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందన్నారు. రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# ఏకగ్రీవ సర్పంచులను సన్మానించిన ఎమ్మెల్యే....

**-గ్రామాభివృద్ధికి సర్పంచులను ప్రోత్సహిస్తూ ఎమ్మెల్యే శుభాకాంక్షలు...**

**ఇల్లంతకుంట,డిసెంబర్ 08 (మన వార్త ప్రతినిధి):**నినినిమానకొండూర్ నియోజకవర్గంలోని ఇల్లంతకుంట మండలంలో ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన స్థానిక గ్రామపంచాయతీ సర్పంచులను ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ సోమవారం మర్యాదపూర్వకంగా సన్మానించారు. ముస్కానిపేట,తిప్పాపూర్,చిక్కుడువానిపల్లి,గాలిపల్లి,కిష్టారావుపల్లి,కేశన్నపల్లి,జంగంరెడ్డిపల్లె,పత్తికుంటపల్లె గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పోటీలో విజయం సాధించిన అభ్యర్థులు శాలువా కప్పి శుభాకాంక్షలు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచులు గ్రామాభివృద్ధికి కృషి చేయాలని,ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీలు,గుడిసె ఐలయ్య,ఉట్కూరి వెంకటరమణ రెడ్డి,మండల కాంగ్రెస్ సీనియర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ పంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా : భాస్కర్ రెడ్డి



**-ఫుట్ బాల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి...**
**-సర్పంచ్ అభ్యర్థి పూరెల్లి భాస్కర్ రెడ్డి...**

**సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 8, ( మన వార్త ప్రతినిధి)**సిద్దిపేట జిల్లా ములుగు మండలం క్షీరసాగర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా భారతీయ జనతా పార్టీ బలపరిచిన పూరెల్లి భాస్కర్ రెడ్డి,నిసోమవారం నాడు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా క్షీరసాగర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి పూరెల్లి భాస్కర్ రెడ్డి, మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ ఫుట్ బాల్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని, నిస్వార్ధంగా గ్రామ అభివృద్ధి, ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలిపారు. కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఉందని ప్రధాని నరేంద్ర మోడీ ఆశీస్సులతో, ఎంపీ రఘునందన్ రావు ఆధ్వర్యంలో ఎంపీ నిధుల ద్వారా గ్రామాన్ని జిల్లాలోనే ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. క్షీరసాగర్ గ్రామప్రజలందరూ పార్టీలకు అతీతంగా, ముఖ్యంగా యువత మీ అమూల్యమైన ఓటు ఫుట్ బాల్ గుర్తు పై వేసి మమ్మల్ని ఆశీర్వదించాలని కోరారు.

# శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులకు నాసా కిట్లు అందజేత



**మందమర్రి, డిసెంబర్ 08 (మన వార్త ప్రతినిధి):**నాసా ప్రోగ్రాంలో పాల్గొన్న శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులకు పట్టణ ఎస్ఐ రాజశేఖర్ నాసా కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ, శ్రీ చైతన్య పాఠశాలలో విద్యతో పాటు విజ్ఞాన దాయకమైన కార్యక్రమాలను నిర్వహించడం ఆనందదాయకమని అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన పాఠశాల యాజమాన్యాన్ని అభినంధించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజిఎం అరవింద్ రెడ్డి, అకాడమిక్ కో ఆర్డినేటర్ బి నాగరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎం రమేష్, అకాడమిక్ డీన్ కె రవికుమార్, ప్రైమరి ఇంచార్జ్ ఎన్ సునిత, ప్రిప్రైమరి ఇంచార్జ్ ఎ తిరుమల, నాసా ఇంచార్జ్ అదితి తో పాటు పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆల్వాల్ ప్రజా వాణి కార్యక్రమంలో సమస్యల పరిష్కారానికి ముందడుగు



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా డిసెంబర్ 8 మన వార్త :**తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు నాయకత్వంలో ఆల్వాల్ జిహెచ్ఎంసి ప్రజా వాణి కార్యక్రమంలో ప్రజల సమస్యలను అధికారులకు వినిపిస్తూ కీలక అంశాలను ప్రస్తావించారు. 135 డివిజన్ శివనగర్ కాలనీలో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించిన సందర్భంగా, అక్కడ ప్రమాదకర స్థితిలో వంగి కూలిపడే పరిస్థితిలో ఉన్న చెట్టు గురించి హనుమంతరావు అధికారులు దృష్టికి తీసుకువెళ్లారు. ఆ చెట్టుకు పై భాగంలోనే 11 కేవీ మెయిన్ పవర్ సప్లై లైన్ ఉండటం వల్ల వెంటనే చర్యలు తీసుకోవాలని డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిని కోరారు. ఈ నేపథ్యంలో చెట్టును సురక్షితంగా తొలగించేందుకు పవర్ సప్లై ఆఫ్‌కు అనుమతి తీసుకుని ట్రాన్స్కో అధికారులతో సమన్వయం చేయాల్సిన అవసరాన్ని వివరించగా, డిప్యూటీ కమిషనర్ వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు ప్రారంభించారు. అదేవిధంగా శివనగర్ కాలనీలో సీసీ రోడ్లు, వీధిదీపాలు వంటి అభివృద్ధి పనుల సూచిస్తూ వినతిపత్రం సమర్పించారు. డీసీ శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించినందుకు హనుమంతరావు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, శివనగర్ కాలనీ ప్రెసిడెంట్ జి. కృష్ణ గౌడ్, కాలనీ సెక్రటరీ సత్యనారాయణ, శంకరయ్య, కాంగ్రెస్ నాయకులు ఏ బ్లాక్ ప్రెసిడెంట్ నిమ్మ అశోక్ రెడ్డి, కేబుల్ శేఖర్, ఎం.కే. నరేష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తా




**జహీరాబాద్, డిసెంబర్ 8 (మన వార్త):** సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తా అని కాశీంపూర్ గ్రామ సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థి కొనింటి నర్సింలు అన్నారు. జహీరాబాద్ మండలం కాశీంపూర్ గ్రామ సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థిగా న్యాయశాస్త్ర పట్టభద్రుడు అయిన కొనింటి నర్సింలు పోటీ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యావంతుడను అయిన తనకు కేటాయించిన ఉంగరం గుర్తుకు ఓటు వేసి సర్పంచ్ గా గెలిపించాలని గ్రామ ప్రజలను కోరుతున్నారు. గ్రామ పారిశుధ్యంతో పాటు, గ్రంథాలయాన్ని ఏర్పాటు చేస్తానని, పేద విద్యార్థులను ప్రభుత్వ గురుకులాల్లో చేర్పించి విద్యావంతుల గ్రామంగా తీర్చి దిద్దుతా అన్నారు. గ్రామంలో బస్తీ ఆసుపత్రిని ఏర్పాటు చేయించి, రాత్రి పగలు ఆసుపత్రిలో వైద్యులు ఉండే విధంగా కృషి చేస్తా అన్నారు. యువ విద్యా వంతుడనయిన తనను సర్పంచ్ గా గెలిపించి గ్రామ అభివృద్ధికి అండగా నిలవాలని నర్సింలు కాశీంపూర్ గ్రామ ప్రజలను కోరారు.

# మాటూరు పేట లో ప్రచారం కొణిదెల నాగబాబు సతీమణి పద్మజ

**-గ్రామా సర్పంచ్ గా గెలిపించండి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తాను తోట దీపకల...**

**మధిర,డిసెంబర్8( మన వార్త):**మధిర మండలం మాటూరుపేట జనసేన పార్టీ బిజెపి బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి శ్రీమతి తోట దీపకల ని గెలిపించాలని కోరుతూ మాటూరు పేటలో కొణిదెల నాగబాబు సతీమణి పద్మజ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఉపకారం చేయలేవు కానీ అపకారం చేయకూడదని ప్రజలకు చేసే సేవలోని చెప్పలేని ఆనందం తృప్తి ఉంటుందని జనసేన పార్టీ అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో నడుస్తూ మాటూరుపేట గ్రామ జనసేన పార్టీ బిజెపి బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా తోట దీపకల ప్రజలకు మంచి చేయాలని వారిని గెలిపించాలని కోరారు. దీపికల మాట్లాడుతూ. సర్పంచ్ గా నన్ను గెలిపిస్తే మాటూరు పేట అభివృద్ధికై ముందుకు నడుస్తానని జనసేన ఆశయాలతో ప్రజలకు చేదోడువాడగా ఉంటానని అనునిత్యం ప్రజల్లో ఉంటానని గ్రామంలో ఉన్న అనేక డ్రైనేజీ సమస్యలు అన్ని సమస్యలపై పోరాడి సమస్యల పరిష్కరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు తాళ్లూరి డేవిడ్ , మండల నాయకులు భద్ర రామకృష్ణ జనసేన పార్టీ, టిఆర్ఎస్ బిజెపి నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# టిజిపిఏ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఉప్పులేటి నరేష్



**మందమర్రి, డిసెంబర్ 08 (మన వార్త ప్రతినిధి):**తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ (టిజిపిఏ) రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా పట్టణానికి చెందిన ఉప్పులేటి నరేష్ ను నియమిస్తూ నియామక ఉత్తర్వులను టిజిపిఏ రాష్ట్ర అధ్యక్షుడు గుడిసె పవన్ కుమార్ జారీ చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా తెలంగాణ గురుకులాల విద్యార్థుల సంక్షేమం కోసం విశేష కృషి చేస్తున్న ఉప్పులేటి నరేష్ ను రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమితులైన ఉప్పులేటి నరేష్ మాట్లాడుతూ, గ్రామీణ, పట్టణ పేద వర్గాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు నాణ్యమైన విద్య కోసం, సౌకర్యాల కల్పన కోసం కృషి చేస్తానని తెలిపారు. నాపై నమ్మకంతో నాకు రాష్ట్ర కమిటీలో ఆర్గనైజింగ్ సెక్రటరీగా అవకాశం కల్పించిన టిజిపిఏ ఫౌండర్ లు మోతుక్కూరి యాదయ్య, అంబాల ప్రభాకర్, రాష్ట్ర అధ్యక్షులు గుడిసె పవన్ కుమార్, ప్రధాన కార్యదర్శి వర్కాల విజయకుమారి లకు ధన్యవాదాలు తెలిపారు.

# 14 ఏళ్ల సుశాంత్ స్టేట్ లెవెల్ క్రికెట్ స్టార్...



**–పెద్దలింగాపూర్ మాజీ సర్పంచ్ ప్రోత్సాహం...**

**ఇల్లంతకుంట,డిసెంబర్ 08 (మన వార్త ప్రతినిధి):**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద దళిత కుటుంబం వజ్రవ్వల కుమారుడు రామంచ సుశాంత్ (14) స్టేట్ లెవెల్ క్రికెట్‌లో సెలెక్ట్ అయి భద్రాచలం,అశ్వాపురం క్రికెట్‌లో అద్భుత ప్రతిభ ప్రదర్శించాడు. ఈ సందర్భంగా,పెద్దలింగాపూర్ మాజీ సర్పంచ్ గొడిశెల జితెందర్ గౌడ్ రామంచ సుశాంత్‌ను సన్మానించి,భవిష్యత్తులో నేషనల్ లెవెల్‌లో కూడా విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ,ప్రోత్సాహ బహుమతిగా రూ. 5,000 అందజేశారు. ఆయన భవిష్యత్తులో సుశాంత్‌కు ఏవైనా అవసరాలు వచ్చినా అన్ని విధాలుగా సహాయం చేస్తానని తెలిపారు.రామంచ్ సుశాంత్ మరియు వారి కుటుంబ సభ్యులు గొడిశెల జితెందర్ గౌడ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీసరగండ్ల అనిల్ కుమార్,కేతిరెడ్డి సుధాకర్ రెడ్డి,మాతిరెడ్డి జనార్దన్ రెడ్డి,గొల్లపల్లి మల్లేశం,కరికె విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సింహులపల్లి సర్పంచ్ జెట్టి రమేష్ ప్రమాణ స్వీకారం

**బెజ్జంకి, డిసెంబర్ 8(మనవార్త ప్రతినిధి)**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని నరసింహులపల్లి గ్రామపంచాయితీ సర్పంచ్ గా జెట్టి రమేష్ ని గ్రామ ప్రజల సమక్షంలో ఏకగ్రీవంగా ఏనుకోన్నారు.గ్రామంలో



6 వార్డుల సభ్యులు కూడా పోటీ లేకుండా ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, ఆరుగురిలో ఒకరిని వార్డు సభ్యులందరి సమక్షంలో జెట్టి శ్రీకాంత్ ని ఉప సర్పంచ్ గా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్ లను ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో వారి చేత ఎంపీడీవో సోమవారం ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా మీద గ్రామస్తులందరూ,వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రభుత్వాల నుండి వచ్చే సంక్షేమ పథకాలు ప్రజలందరికీ చేరవేసేలా కృషి చేస్తామని తెలిపారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న చిందం మహీపాల్......




**నార్సింగి డిసెంబర్ 8.(మన వార్త ప్రతినిధి ).** నార్సింగ్ మండలం వల్లూరు గ్రామంలో రెండో విడత ఎన్నికల్లో భాగంగా ఈనెల 14వ తేదీన నిర్వహించే గ్రామపంచాయతీ ఎన్నికలలో వల్లూరు గ్రామానికి చెందిన మహిపాల్ కు ఉంగరం గుర్తు కేటాయించడంతో ఆయన ఉంగరం గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారంలో దూసుకుపోతున్నారు, గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తానని అందరి సహాయ సహకారాలతో గ్రామాన్ని అభివృద్ధి పరిచి జిల్లాలోని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దీన్ కు కృషి చేస్తానని ఆదరించి గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు.

# ఎన్నికల నియమావళి ప్రతి ఒక్కరు పాటించాలి : కలెక్టర్



**గజ్వేల్ డిసెంబర్ 08 మన వార్త ప్రతినిధి** గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా జిల్లాలో మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల ఓటింగ్ ఈనెల 11వ తేదీన ఉదయం 7:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు నిర్వహించనున్నందున ఎన్నికల నిబంధనల మేరకు మొదటి విడత ఎన్నికలు జరగనున్న గజ్వేల్, మర్కుక్, ములుగు, జగదేవపూర్, వర్గల్, రాయపోల్, దౌలతాబాద్ మండలాలలోని గ్రామాలలో ఈనెల 9వ తేదీన సాయంత్రం 5:00 గంటల వరకు మాత్రమే ఎన్నికల ప్రచారానికి అనుమతి ఉన్నదని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి కే. హైమావతి ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత మండలాల పరిధిలోని గ్రామాలలో ఈనెల 9వ తేదీన సాయంత్రం 5:00 గంటల తర్వాత ఎలాంటి ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎన్నికల నిబంధనలను అనుసరించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. నిఅలాగే ఎన్నికల నిబంధనల మేరకు మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్న జిల్లాలోని 7 మండలాల గ్రామాల పరిధిలోగల మద్యం దుకాణాలను కూడా 9వ తేదీ సాయంత్రం 5:00 గంటల నుండి 11వ తేదీన ఎన్నికల ఓట్ల లెక్కింపు పూర్తయ్య వరకు మూసివేయాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఆ ప్రకటనలో ఆదేశించారు

# సాయి ఈశ్వర చారి కి కొవ్వొత్తులతో నివాళి..

**జమ్మికుంట, డిసెంబర్ 08( మన వార్త ప్రతినిధి):**42 శాతం బీసీ రిజర్వేషన్లు కల్పించాలి బీసీ రిజర్వేషన్ల కోసం అమరుడైననిసాయి ఈశ్వర చారి ఆత్మకు శాంతి చేకూరాలనినిబీసీ సంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని ఈ నెల 5న నిసాయి ఈశ్వర చారి ఒటిపై



ని పెట్రోల్ పోసుకొని ఆత్మ బలిదానము చేసుకున్నాడు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని బీసీ జేఏసీ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం స్థానిక గాంధీ చౌరస్తా నుండి బస్టాండ్ వరకు కొవ్వొత్తుల తో ర్యాలీ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీసీ ఉద్యోగస్తుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దబ్బేట రవీందర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి టంగుటూరి రాజకుమార్, మండల అధ్యక్షులు ఏ బూసి శ్రీనివాస్ మాట్లాడారు. బీసీలు ఎవరు కూడా42 శాతము రిజర్వేషన్ల కొరకు ఆత్మ బలిదానాలు చేసుకోవద్దన్నారు. బీసీ లందరూ ఐకమత్యంతో ఉండి పోరాడి రిజర్వేషన్లు సాధించుకోవాలని వారు తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ,కేంద్ర ప్రభుత్వాలతో పాటు ప్రతిపక్షంలో ఉన్న బి ఆర్ఎస్ పార్టీ కూడా బీసీ రిజర్వేషన్లను అమలు చేసే విధంగా చూడాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు ముద్రగడ నవీన్ కుమార్, నాయకులు రామ్మూర్తి గౌడ్, దేవునూరి శ్రీనివాస్ , ఆవుల తిరుపతి, ఆలేటి శ్రీరామ్, కాసుల కిరణ్ కుమార్, సదానందం, రాంబాబు, రాములు,నితాళ్ల పెల్లి కుమార్ స్వామి, బీనవేన ఐలయ్య, ఏ బూసి ఓదెలు, జంపయ్య, బలరాం, మల్లికార్జున్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్పాదకత భద్రత పెంపుకు కీలకమైన టి.పి.ఎమ్. విధానాన్ని ఐటీసీ ప్లాంట్‌లో పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**భద్రాచలం, డిసెంబర్ 8. (మన వార్త ప్రతినిధి).**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సోమవారం ఐటీసీ పి.ఎస్.పి.డి. భద్రాచలం యూనిట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా యూనిట్ హెడ్ శైలేందర్ కుమార్ సింగ్, పేపర్ & బోర్డ్ హెడ్ రాంబాబు, హ్యూమన్ రిసోర్సెస్ హెడ్ పి. శ్యామ్ కిరణ్, అడ్మిన్ హెడ్ చెంగల్ రావు తదితర సీనియర్ అధికారులు కలెక్టర్‌ను స్వాగతించారు. తాజా సాంకేతికతతో ప్లాంట్ కార్యకలాపాలను నిర్వహిస్తూ, భద్రతా ప్రమాణాలు, ఎనర్జీ ఎఫిషియెన్సీ చర్యలు, యంత్రాంగ పనితీరు మెరుగుదల కోసం అమలు చేస్తున్న టోటల్ ప్రొడక్టివ్ మెయింటెనెన్స్ (టీపీఎం) విధానం గురించి మేనేజ్‌మెంట్ టీమ్ కలెక్టర్‌కు వివరాలు అందించింది. ఉత్పత్తి ప్రతి దశలో ఖచ్చితత్వం, నాణ్యత, ఆపరేషనల్ విశ్వసనీయతను నిర్ధారించే ప్రాసెస్ కంట్రోల్ వ్యవస్థలపై ప్రత్యేక ప్రెజెంటేషన్ ఇచ్చారు. పేపర్ మరియు బోర్డు తయారీ యూనిట్లలో ఆటోమేషన్ టెక్నాలజీ, పర్యావరణహిత తయారీ చర్యలను కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. భద్రత, టీపీఎం ఆధారిత సామర్థ్యవృద్ధి, నాణ్యత, పర్యావరణ మిత్ర ఉత్పత్తి విధానాలపై ఐటీసీ యూనిట్ చూపుతున్న నిబద్ధతను కలెక్టర్ అభినందించారు. పరిశ్రమ ప్రమాణాల అమలుపై సంతృప్తి వ్యక్తం చేశారు.

# వైభవంగా పెద్దమ్మ ఆలయ వార్షికోత్సవాలు...



**చిన్న శంకరంపేటని డిసెంబర్ 8 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరం పేట నిమండల పరిధి చందంపేట గ్రామంలోని పెద్దమ్మ ఆలయ వార్షికోత్సవాలు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి మొదటి రోజు తెల్లవారుజాము నుండి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో పందిలతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి ఉదయం గణపతి పూజ పుణ్యవచనం అఖండ దీపారాధన నవగ్రహ సర్వతోభద్ర స్థాపనలు అగ్ని ప్రతిష్ట దుర్గా గణపతి పంచసూక్తి రుద్రాహవనం నిర్వహించారు భక్తులు భక్తిశ్రద్ధలతో ఆలయ ప్రాంగణంలో హోమ కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ శ్రీలత స్వామి రాజ్ మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు ఎంపీటీసీ సభ్యులు శివకుమార్ పద్మ తాటికొండ యాదగిరి ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు

# బీ ఆర్ ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు..



**– కండువా కప్పి ఆహ్వానించిన హుజూరాబాద్ ఇంచార్జ్ ప్రణవ్...**

**వీనవంక, డిసెంబర్ 08( మన వార్త ప్రతినిధి):**కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి,సంక్షేమ పథకాలు జనాల్లోకి విస్తృతంగా వెళ్తున్నాయని రాబోయే మూడు ఏళ్లలో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని భరోసా కల్పిస్తామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.సోమవారం రోజున హిమ్మత్ నగర్,కిష్టంపేట గ్రామాల నుండి బీఆర్ఎస్ పార్టీకి చెందిన వ్యాక సంపత్,శ్రీనివాస్,బొంతల శ్రీనివాస్,కోమల్ రెడ్డి,రాంబాబు,వరికోలు క్రిష్ణ, కల్లుపల్లి రమేష్,బోయిని ఐలయ్య,మాస్ వెంకన్న,వాయినాల రాజు,పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ప్రణవ్ ఆహ్వానించారు. వరస చేరికలతో కాంగ్రెస్ పార్టీ మరింత దూకుడుగా ప్రచారం పెంచింది. గ్రామాల్లో సమస్యలపై దృష్టి పెట్టాలని ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో హిమ్మత్ నగర్,కిష్టంపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పోలీస్ నితనిఖీ చేయగా మద్యం బీర్లు లిక్కర్ లభించినాయి



**–సిద్దిపేట టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్...**

**సిద్దిపేట్ జిల్లా, డిసెంబర్ 8, మన వార్త ప్రతినిధి**సిద్దిపేట జిల్లా 08.12.2025 నమ్మదగిన సమాచారం మేరకు ఎస్ఐపి ఎన్ వెంకటేశ్వర్లు మరియు సిబ్బందితో కలిసి వేములవాడ కమాన్ వద్ద మధ్యాహ్నం 01:30 గంటల సమయం లో వాహనలు తనిఖీ చేయుచుండగా సిద్దిపేట పట్టణం నుండి ఏపీ23యూ1371 నెంబర్ గల హ్యాపీ ఆటో రాగా, దానిని తనిఖీ చేయగా మద్యం బీర్లు మరియు లిక్కర్ లభించినాయి. తర్వాత ఆటో డ్రైవర్ను విచారించగా తన పేరు తాళ్లపల్లి శ్రీనివాస్ అని, తన గ్రామం రేగులపల్లి అని, రేగులపల్లి గ్రామంలో సర్పంచ్ గా నిలబడినటువంటి జింగిలి లక్ష్మి యొక్క అల్లుడైన కుంభం శ్రీకాంత్ యొక్క సూచనలు మేరకు సిద్దిపేట పట్టణంలో ని కనకదుర్గ వైన్స్ నుండి గొడుగు స్వామి మరియు నవీన్ వద్ద మద్యం తీసుకొని ఊరికి వెళుతున్నట్లు నేరం ఒప్పుకోలు చేసినాడు. దానితో వెంటనే అట్టి ఆటో ను మద్యం తో సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కి తీసుక వచ్చి కేసు నమోదు చేయడమైనది.

# సిద్దిపేట అర్బన్ మండలంలో కేసులు నమోదు...



**–సిద్దిపేట త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్....**

**సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 8, ( మన వార్తా ప్రతినిధి)**ఎన్సాన్ పల్లి సర్పంచ్ అభ్యర్థి అయిన నాగుల స్రవంతి ఎన్సాన్ పల్లి పెద్దమ్మ గుడి వద్ద ఒకే కులానికి చెందిన 44 మందికి మద్యం పంపిణీ చేస్తున్నారని సమాచారం మేరకు సిద్దిపేట అర్బన్ మండల ఫ్లయింగ్ స్కాడ్ టీం ఇంచార్జ్ వంశీకృష్ణతో కలిసి పెద్దమ్మ గుడి వద్దకు వెళ్లి మద్యం పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉంచిన 68 రాయల్ స్టాగ్ క్వార్టర్ బాటిల్స్, 39 మోటార్ సైకిల్స్ స్వాధీన పర్చుకోని నాగుల స్రవంతి తో పాటు 44 మందిపై కేసు నమోదు చేయనైనది. మిట్టపల్లి గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చింతల కుమార్ తన ఇంటి నందు ఓటర్లకు డబ్బులు పంపిణీ చేస్తున్నారని సమాచారం మేరకు స్పెషల్ టాస్క్ ఫోర్స్( ఆర్.ఎస్.ఐ ) సురేష్ తన సిబ్బందితో వెళ్ళగా పోలీస్ వస్తున్నది గమనించి డబ్బులు గోడ అవతల పడేయడంతో అట్టి రూ. 25,500/- స్వాధీన పర్చుకోని చింతల కుమార్, అతనితో పాటు ఉన్న చింతల రాజుపై ఎన్నికల నియమావళి ఉల్లంఘన కింద కేసు నమోదు చేయనైనది.

# వ్యక్తి కనబడుటలేదు..



**బెజ్జంకి, డిసెంబర్ 8( మన వార్త రిపోర్టర్ )**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం పరిధిలోని రేగులపల్లి గ్రామానికి చెందిన బండి పోచయ్య వయస్సు సుమారు 50 సంవత్సరాలు నిన్నటి రోజు ఆదివారం ఉదయం నుండి కనబడుటలేదు. ఎవరికైనా ఆచూకీ తెలిస్తే ని7702748042 కి సంప్రదించగలరని కుటుంబ సభ్యులు తెలిపారు.

# అత్యంత వైభవంగా దుబ్బమల్లన్న కళ్యాణం..



**జమ్మికుంట, డిసెంబర్ 08( మన వార్త ప్రతినిధి):**శ్రీ దుబ్బమల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు సోమవారం నుండి ప్రారంభమయ్యాయి. సోమవారం నుండి మొదలైన జాతర ఉగాది వరకు జరుగునని దేవాలయ నిర్వాహకులు తెలిపారు. మొదటిరోజు దృష్టి కుంభం తో మొదలయ్యాయి. పెద్దపట్నశీ,నిస్వామివారి కళ్యాణం,రథం తిరుగుట వంటి కార్యక్రమాలు జరిగాయి. ఆలయ అర్చకులు, ఒగ్గు పూజరుల చే ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. నాయకులు,భక్తులు పాల్గొన్నారు. కార్యనిర్వహణ అధికారి కొండపల్లి సుభద్ర భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

# పాత 50 పైసల నాణేలు చెల్లుబాటులోనే




**-వాట్సాప్‌లో ఆర్బీఐ స్పష్టీకరణ...**


**ముంబై** దేశంలో నాణేలపై పుకార్లు పెరగడంతో ప్రజలు, వ్యాపారులు అనవసరంగా అయోమయానికి గురవుతున్నారు. ముఖ్యంగా రూ. 10 నాణేలు చెల్లవన్న అపోహ చాలాకాలంగా తిరుగుతోంది. ఆర్బీఐ పలుమార్లు వివరణ ఇచ్చినా, ఇంకా చాలా చోట్ల దుకాణదారులు రూ. 10 నాణేలు తీసుకోవడానికి తిరస్కరిస్తున్నారు. ఈ నేపథ్యంలో నేడు రిజర్వ్ బ్యాంక్ నేరుగా చర్యలకు దిగింది.నిఆర్బీఐ వాట్సాప్ ద్వారా ప్రజలకు పర్సనల్ మెసేజ్‌లు పంపుతూ నాణేల చెల్లుబాటు గురించి స్పష్టంగా తెలియజేసింది. నాణేలపై వస్తున్న పుకార్లను ఖండిస్తూ, అవగాహన కలిగించే వీడియోను కూడా షేర్ చేసింది.నిఆర్బీఐ పంపిన వివరాల ప్రకారం ని50 పైసల నాణే నుంచి రూ. 1, రూ. 2, రూ. 5, రూ. 10, రూ. 20 నాణేలు అన్నీ చట్టబద్ధమైనవే.నివీటి డిజైన్ ఒక్కోసారి మారవచ్చు కానీ, డిజైన్ మార్పుతో చెల్లుబాటు మారదని స్పష్టం చేసింది.నినాణేల గురించి అసత్య ప్రచారాలు, సోషల్ మీడియా పుకార్లు ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మొద్దని ఆర్బీఐ హెచ్చరించింది.నివ్యాపారులు, దుకాణదారులు కూడా ఎలాంటి సందేహం లేకుండా నాణేలను స్వీకరించాలని రిజర్వ్ బ్యాంక్ కోరింది.నిదేశవ్యాప్తంగా నాణేల చెల్లుబాటుపై నెలకొన్న అపోహలను తొలగించేందుకు ఈ నేరుగా పంపిన వాట్సాప్ సందేశాలు ప్రభావం చూపుతాయని ఆర్బీఐ అధికారులు భావిస్తున్నారు.

# మీ హోమ్‌లోన్ వడ్డీని ఏళ్ల ముందే మాయం చేసే స్మార్ట్ ప్లాన్!



**హైదరాబాద్** ఇంట్లో ఉండే పెద్ద భారం ఏదైనా ఉంటే అది హోమ్‌లోన్‌నే. నెలకు ఒకసారి ఈఎంఐ చెల్లిస్తున్న వారికి ఇది జీవితాంతం సాగిపోతున్నట్టు అనిపిస్తుంది. కానీ ఆర్థిక నిపుణులు చెబుతున్న ఒక చిన్న మార్పు మీ లోన్ వ్యవధిని ఏకంగా 6 7 సంవత్సరాలు తగ్గించి, లక్షల్లో వడ్డీ ఆదా చేయగలదు.నిచాలా మంది సాధారణంగా 20 నుంచి 30 సంవత్సరాల కాలపరిమితితో హోమ్ లోన్ తీసుకుని నెలకు ఒక్కసారి ఈఎంఐ చెల్లిస్తారు. ఏడాదికి ఇది 12 చెల్లింపులు అవుతుంది. కానీ అదే మొత్తాన్ని రెండు భాగాలుగా విడగొట్టి ప్రతి 15 రోజులకు ఒకసారి చెల్లిస్తే ఏటా 26 చెల్లింపులు పూర్తవుతాయి. అంటే ఏడాదికి 13 పూర్తి ఈఎంఐల సమానంగా చెల్లించినట్టే.నిఅదనంగా వచ్చే ఈ అదనపు ఈఎంఐ నేరుగా అసలుకు చేరుతుంది. ఇలా అసలు రుసుము తగ్గటం వల్ల మొత్తం లోన్‌పై పడే వడ్డీ భారీగా తగ్గిపోతుంది. నిపుణుల లెక్కల ప్రకారం రూ. 50 లక్షల నుంచి రూ. 60 లక్షల వరకూ హోమ్ లోన్ తీసుకున్నవారు ఈ పద్ధతిని పాటిస్తే లోన్ కాలపరిమితి 6 7 సంవత్సరాల పాటు తగ్గవచ్చు. దీంతో మొత్తం వడ్డీలో కనీసం రూ. 12 లక్షల నుంచి రూ. 18 లక్షల వరకూ ఆదా అవుతుంది.నిఈ విధానం కోసం బ్యాంక్ నిబంధనల్లో ఏ మార్పులూ అవసరం లేదు. అయితే రెండు వారాలకోసారి ఈఎంఐ చెల్లించే అవకాశాన్ని బ్యాంకు ఇస్తున్నదా లేదా అన్నది ముందుగా చెక్ చేసుకోవడం మంచిది.నికొంచెం ప్లానింగ్, కొంచెం ముందుచూపు ఇంతకంటే పెద్ద లాభం దొరకడం కష్టం. మీ హోమ్‌లోన్ భారాన్ని తగ్గించుకోవాలనుకుంటే ఈ స్మార్ట్ పద్ధతి ఒక మంచి మార్గమని నిపుణులు చెప్పుతున్నారు.


# సెన్సెక్స్ భారీ పతనం




**-నిఫ్టీ 26,000 దిగువకు జారింది...**


**ముంబయి** దేశీయ పూచీకత్తుల బజారు సోమవారం తీవ్ర ఒత్తిడికి లోనైంది. వరుస వృద్ధి తర్వాత వచ్చిన ఈ అకస్మాత్ పతనం మదుపర్లలో ఆందోళన రేకెత్తించింది. ఉదయం ట్రేడింగ్ ప్రారంభమైన వెంటనే ఒత్తిడి పెరిగి, బీఎస్ఈ సెన్సెక్స్ 803 పాయింట్లు కుప్పకూలి 84,909 కనిష్ట స్థాయిని తాకింది. అదే సమయంలో నిఫ్టీ 26,000 కీలక గడపను కోల్పోయి 25,902.95 వరకు పడిపోవడం గమనార్హం.నిమధ్యాహ్నం ఒకటిన్నర గంటలకు సెన్సెక్స్ 790 పాయింట్ల నష్టంతో 84,921 వద్ద, నిఫ్టీ 270 పాయింట్లు తగ్గి 25,915 వద్ద కొనసాగింది. సూచీల మొత్తం దిశ దక్షిణదిశకే ఉండటంతో, ట్రేడింగ్ హాళ్లలో టెన్షన్ వాతావరణం నెలకొంది. సెన్సెక్స్‌లోని ముప్పై కంపెనీల్లో ఇరవై ఎనిమిది నష్టాల్లోనే ఉండటం మార్కెట్ బలహీనతను బహిర్గతం చేసింది.నిబజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, బిఎల్, టాటా మోటార్స్, స్టేట్ బ్యాంక్, టాటా స్టీల్, అదానీ పోర్టులు వంటి ప్రముఖ సంస్థల షేర్లు ఐదు శాతం వరకు కోల్పోయాయి. ఈ భారీ విక్రయాలతో రోజంతా సూచీలు ఒత్తిడిలోనే సాగాయి.నివిస్తృత బజారులో కూడా ఇదే ధోరణి కనిపించింది. నిఫ్టీ మధ్యస్థ కంపెనీల సూచీ రెండు దశాంశాలు ఒక శాతం వరకూ, చిన్న కంపెనీల సూచీ దాదాపు మూడు శాతం వరకూ క్షీణించాయి. అన్ని రంగాల్లో తగ్గుదల చోటుచేసుకోగా, రియల్ ఎస్టేట్ రంగం సుమారు నాలుగు శాతం పతనంతో అత్యధిక నష్టాన్ని మోసింది.నిప్రపంచ బజారుల నుంచి వస్తున్న అసమాన సంకేతాలు, రూపాయి విలువ తొంభై రూపాయల ముప్పై ఎనిమిది పైసల వరకు పడిపోవడం, విదేశీ పెట్టుబడి సంస్థల నిరంతర విక్రయాలు, ముడి చమురు ధరల ఊగిసలాట, అంతర్జాతీయ రుణ పత్రాల ఆదాయాల్లో మార్పులు దేశీయ బజారుపై ప్రతికూల ప్రభావం చూపాయి. అలాగే అమెరికా రుణ విధాన సంస్థ రాబోయే సమావేశంపై అనిశ్చితి పెరగడంతో పెట్టుబడిదారులు జాగ్రత్త ధోరణి అవలంబించారు.నిస్థానిక విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, నిఫ్టీ 26,000 గడప దిగువన నిలిచిపోతే మరో ఇరవై ఐదు వేల ఎనిమిది వందల యాభై వరకూ దిగజారే అవకాశం ఉంది. రాబోయే రోజుల్లో కూడా భారీ ఊగిసలాట తప్పదని వారు అంచనా వేస్తున్నారు.

# భారత్‌లో స్టార్‌లింగ్ సేవలు ప్రారంభానికి సన్నాహాలు




**న్యూఢిల్లీ** ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ ఆధ్వర్యంలోని శాటిలైట్ ఇంటర్నెట్ సంస్థ స్టార్‌లింగ్ ఇప్పుడు అధికారికంగా భారత్‌లో తన సేవలను అందించేందుకు సిద్ధమైంది. ఇప్పటికే మన దేశంలోని జియో, ఎయిర్‌టెల్ సంస్థలతో సాంకేతిక ఒప్పందాలు ముగిశాయి. దేశవ్యాప్తంగా సేవలు అందించేందుకు అవసరమైన అనుమతులు, ఉపగ్రహ కనెక్టివిటీ పరీక్షలు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో భారత వినియోగదారుల కోసం నెలవారీ సబ్‌స్క్రిప్షన్ ధరలను కంపెనీ తాజాగా వెల్లడించింది.నిస్టార్‌లింగ్ ఇండియా వెబ్‌సైట్‌లో వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ సేవలను ఉపయోగించాలనుకునే రెసిడెన్షియల్ వినియోగదారులు నెలకు ఎనిమిది వేల ఆరు వందలు చెల్లించాలి. ఇదే సమయంలో ప్రారంభంలో అవసరమయ్యే హార్డ్‌వేర్ కిట్ కోసం మరో ముప్పై నాలుగు వేలు చెల్లించాల్సి ఉంటుంది. ఈ కిట్‌లో శాటిలైట్‌తో కనెక్ట్ అయ్యే ప్రత్యేక డిష్, ఇంటి అంతటా నెట్ చేరేలా రూపొందించిన వైర్‌లేని రౌటర్, మౌంట్ చేసే స్టాండ్, విద్యుత్ సరఫరా కోసం ప్రత్యేక అడాప్టర్, కనెక్ట్ చేసే తీగలు అన్నీ ముందుగా అమర్చిన విధంగా అందిస్తారు. వినియోగదారు ప్యాకేజీ అందుకున్న వెంటనే ప్లగ్‌ఇన్ చేసి ఉపయోగించుకోవచ్చు.నిస్టార్‌లింగ్ సేవల ప్రధాన లక్షణం ఏంటంటే ఏ వాతావరణం వచ్చినా ఇంటర్నెట్ కొనసాగడమే. బలమైన గాలులు, వర్షాలు, మేఘాలతో కూడిన పరిస్థితుల్లో కూడా కనెక్షన్ స్థిరంగా ఉండేలా ఉపగ్రహ వ్యవస్థను రూపకల్పన చేశారు. కంపెనీ ప్రకటన ప్రకారం దేశవ్యాప్తంగా తొంభై తొమ్మిది పూర్తి అంకెలకు పైగా నెట్‌వర్క్ స్థిరత్వం లభిస్తుందని తెలిపింది. వినియోగదారులకు అపరిమిత డేటాతో ప్యాకేజీ అందుబాటులో ఉంటుంది. సేవ నచ్చకపోతే మొదటి ముప్పై రోజులలో ఎప్పుడైనా రద్దు చేసుకునే వీలుతో ఉచిత ట్రయల్ కూడా ఇస్తున్నారు.నిదూర ప్రాంతాలు, అడవి ప్రాంతాలు, పర్వత ప్రాంతాలు వంటి సాధారణ నెట్‌వర్క్ చేరని ప్రాంతాల్లో కూడా స్టార్‌లింగ్ సేవలు వేగవంతమైన ఇంటర్నెట్ అందించనున్నందున దీనికి మంచి స్పందన లభించే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. భారత్‌లో ఉపగ్రహ ఆధారిత ఇంటర్నెట్ రంగం కొత్త దశలోకి అడుగుపెట్టేందుకు స్టార్‌లింగ్ ప్రారంభం కీలకంగా మారనుంది.

## అజయ్ భూపతి జయకృష్ణ కాంబినేషన్‌లో భారీ ప్రాజెక్ట్




**హైదరాబాద్** విభిన్న కథలు, ఘాటైన భావోద్వేగాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్న దర్శకుడు అజయ్ భూపతి ఇప్పుడు ఘట్టమనేని కుటుంబ వారసుడైన సూపర్ స్టార్ కృష్ణ మనవడు ఘట్టమనేని జయకృష్ణతో ఓ భారీ చిత్రాన్ని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. ఈ కాంబినేషన్‌పై అధికారిక ప్రకటన వచ్చినప్పటి నుండి టాలీవుడ్‌లో భారీ హైప్ నెలకొంది. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన కీలక వివరాలను మేకర్స్ బయటకు తెచ్చారు.నితదుపరి షూటింగ్ షెడ్యూల్‌లో భాగంగా తిరుపతిలో భారీ సెట్టింగ్ నిర్మాణం జరుగుతోంది. తిరుమల తిరుపతి నేపథ్యంతో నడిచే కథ కావడంతో పవిత్ర ప్రాంతాన్ని ప్రతిఫలించే విశాలమైన సెట్లు ప్రత్యేకంగా రూపొందిస్తున్నారు. ఇక్కడే కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. ఈ ఎపిసోడ్ పూర్తయ్యాక జయకృష్ణపై ప్రత్యేక గీతాన్ని చిత్రీకరించేందుకు ప్లాన్ చేశారు. ఆ పాట కోసం కూడా ప్రత్యేకమైన, వైభవమైన సెట్ల రూపకల్పన జరుగుతోంది.నిజయకృష్ణ తొలి చిత్రమే కావడంతో సినిమా చుట్టూ మరింత అంచనాలు పెరిగాయి. స్టార్ కుటుంబ వారసుడు తెరపై ప్రత్యక్షం కావడం, అజయ్ భూపతి వంటి భావోద్వేగ కథల మాస్టరు ఈ చిత్రం తెరకెక్కించడం ఇవన్నీ కలిసి ప్రేక్షకుల్లో పెద్దంత ఆసక్తి రేకెత్తిస్తున్నాయి. కథ తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి క్షేత్రంలో జరిగిన ఒక ప్రత్యేకమైన సంఘటన ఆధారంగా రూపొందిందని సమాచారం. భిన్నమైన కాన్సెప్ట్, ఆధ్యాత్మిక భావోద్వేగాలతో కూడిన ఈ కథ ప్రేక్షకుల హృదయాలను గెలుచుకునే అవకాశముందని సినీ వర్గాలు చెబుతున్నాయి.నిహీరోయిన్‌గా బాలీవుడ్ స్టార్ రవీనా టాండన్ కుమార్తె రాషా తడాని వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రంతోనే ఆమె తెలుగులో అడుగుపెడుతున్నారు. జయకృష్ణ రాషా జంట తెరపై కొత్త తాజాదనాన్ని తీసుకురాబోతుందని టీమ్ ఆశిస్తోంది.నిజెమిని కిరణ్ నిర్మిస్తున్న ఈ భారీ చిత్రం 'చందమామ కథలు పిక్చర్స్' పతాకంపై రూపుదిద్దుకుంటోంది. ఆధ్యాత్మిక వాతావరణం, అధిక నిర్మాణ విలువలు, గట్టి భావోద్వేగాలతో ఈ సినిమా టాలీవుడ్‌లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించే అవకాశముందని చర్చిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన క్రేజీ ప్రకటన రేపు ఉదయం 10.08 నిమిషాలకు విడుదల కానుండటంతో అభిమానుల్లో నెలకొన్న ఉత్కంఠ మరింత పెరిగింది.నిస్టార్ వారసుడైన జయకృష్ణ తొలి సినిమా ఏ స్థాయిలో ప్రేక్షకాదరణ పొందుతుందో చూడాలిడ కానీ ఇప్పటి వరకు మాత్రం ఈ ప్రాజెక్ట్ మీద పేలవంతమైన హైప్ నెలకొని ఉంది.

## ప్రభాస్ 'రాజాసాబ్'పై అఖండ 2 ఎఫెక్ట్ నిర్మాత విశ్వప్రసాద్ కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్** బాలకృష్ణ 'అఖండ 2' కోసం ప్రేక్షకులు ఎంత ఉత్సాహంగా ఎదురుచూశారో తెలిసిందే. కానీ నిర్మాతల పాత బాకీలు, ఫైనాన్షియర్‌ల సెటిల్మెంట్లు పూర్తికాకపోవడంతో సినిమా ఒక్కసారిగా ఆగిపోవడం పెద్ద షాక్‌గా మారింది. ఈ నేపథ్యంలో ప్రభాస్ నటిస్తున్న 'రాజాసాబ్'కూ ఇలాంటి ఆర్థిక సమస్యలు వస్తాయా? అనే అనుమానాలు అభిమానుల్లో పెరిగాయి. ఎందుకంటే ఈ సినిమా గత ఏడాది నుంచే వాయిదాలు చూసుకుంటూ వస్తోంది.నిఢిల్లీకి చెందిన ఐవైవై ఎంటర్‌టైన్‌మెంట్ గతంలో నిర్మాతలపై ₹218 కోట్లు పెట్టుబడిపై ఒప్పంద ఉల్లంఘనల ఆరోపణలు చేస్తూ కోర్టుకు వెళ్లిన విషయం అందరికీ తెలిసిందే. ఆ వివాదం సమయం దగ్గర్లో సద్దుమణిగినా, ఇప్పుడు 'అఖండ 2' నిలిచిపోవడంతో సోషల్ మీడియాలో 'రాజాసాబ్' గురించిన సందేహాలు మళ్లీ దృశ్యమౌతున్నాయి.నిఈ నేపథ్యంలో పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ అధినేత టీజీ విశ్వప్రసాద్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేసి ఫ్యాన్స్‌కి ఊరట ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ ని"రాజాసాబ్ కోసం బయట నుంచి తీసుకున్న మొత్తం పెట్టుబడుల్ని మేము పూర్తిగా క్లియర్ చేశాం. అవి వేరే నిధుల ద్వారా తీర్చాం. కొంచెం వడ్డీలు మాత్రమే మిగిలాయి. సినిమా బిజినెస్ ప్రారంభం అయ్యే సమయానికి వాటిని కూడా పూర్తిగా చెల్లిస్తాం. 'రాజాసాబ్' సంక్రాంతికే రాబోతుంది. ఎలాంటి సందేహం లేదు," అని స్పష్టం చేశారు.నిరిస్క్, అడ్డంకులపై ఆయన మరింత మాట్లాడుతూ ని"చివరి నిమిషంలో సినిమాలకు అడ్డంకులు సృష్టించడం వందల కుటుంబాలను నష్టంలో పడేస్తుంది. బయ్యర్లు, ఎగ్జిబిటర్లు, నిర్మాతలు, టెక్నీషియన్లు అందరూ దెబ్బతింటారు. భవిష్యత్తులో థర్డ్ పార్టీలు ఇలా అడ్డుకోవకుండా చట్టపరమైన మార్గదర్శకాలు తప్పనిసరిగా ఉండాలి," అని తెలిపారు.నిప్రస్తుతం 'రాజాసాబ్' షూటింగ్ చివరి దశలో ఉంది. దర్శకుడు మారుతి రూపొందిస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్ కొత్త లుక్, నూతన అవతారంతో తెరపై కనిపించనున్నాడు. విశ్వప్రసాద్ వ్యాఖ్యలతో ఫ్యాన్స్ మధ్య నెలకొన్న సందేహాలు కొంతవరకు తొలగిపోయి, రిలీజ్‌పై మళ్లీ పాజిటివ్ వాతావరణం ఏర్పడింది.

# స్టార్ ప్లేయర్‌పై వేటు



**కటక్** దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్‌ను కైవసం చేసుకున్న భారత్, ఇప్పుడు ఐదు మ్యాచ్‌ల టీ20 పోరుకు సిద్ధమవుతోంది. డిసెంబర్ 9న కటక్ వేదికగా తొలి టీ20 జరగనుండగా ఈ మ్యాచ్ రెండు జట్లకు అత్యంత కీలకం. వచ్చే ఏడాది జరిగే ప్రపంచ కప్‌కు ముందు ఇదొక పెద్ద రిహార్సల్ కావడంతో ఇరు జట్లు జాగ్రత్తగా వ్యూహాలు రచిస్తున్నాయి.నిఈ మ్యాచ్ కోసం సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలోని భారత జట్టు ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేస్తోంది. కటక్ బారాబతి స్టేడియం పిచ్‌ను ఎర్రమట్టితో సిద్ధం చేసినట్లు జాతీయ మీడియా తెలిపింది. దీంతో ఇక్కడి వికెట్ పేసర్లకు ఎక్కువగా అనుకూలించే అవకాశం ఉంది. దీనితో భారత్ రెండే స్పిన్నర్లతో బరిలోకి దిగే సూచనలు కనిపిస్తున్నాయి.నిగాయాల కారణంగా ఓ పక్కకు వెళ్లిన శుభ్‌మన్ గిల్, హార్దిక్ పాండ్యా తిరిగి జట్టులో కనిపించబోతున్నారు. వీరి రావడంతో టీమిండియా మధ్యవర్తి భాగం, బౌలింగ్ విభాగం మరింత బలపడనుంది. అయితే మూడో స్పిన్నర్‌గా ఉన్న వాషింగ్టన్ సుందర్‌కు ఈ మ్యాచ్‌లో అవకాశం రాకపోవచ్చని సమాచారం. అతని స్థానంలో శివమ్ దూబేను పేస్ ఆల్‌రౌండర్‌గా వినియోగించే అవకాశం ఎక్కువ.నిసీమర్ల విభాగంలో జస్‌ప్రీత్ బుమ్రా స్థానం దాదాపు ఖాయం. అతనితో పాటు అర్ష్‌దీప్ సింగ్‌కు అవకాశాలు మెరుగ్గా కనిపిస్తున్నాయి. అవసరమైతే దూబేకి బౌలింగ్ బాధ్యతలు అప్పగించొచ్చు. ఇక స్పిన్ విభాగంలో అక్షర్ పటేల్‌కు అవకాశం తగ్గుతున్నట్లు తెలుస్తోంది. అక్షర్‌ను ఆడిస్తే కుల్దీప్ యాదవ్‌కు విశ్రాంతి ఇవ్వొచ్చు, లేదంటే కుల్దీప్‌ను కొనసాగిస్తే అర్ష్‌దీప్ కూర్చోవాల్సి రావచ్చు.నివికెట్ కీపర్‌గా సంజూ శాంసన్‌ను ఆడించే దిశగా టీమ్ మేనేజ్‌మెంట్ మొగ్గుచూపుతోంది. అతను విఫలమైతే తదుపరి మ్యాచ్‌ల్లో జితేష్ శర్మను పరిశీలించబోతున్నట్లు సమాచారం.నిభారత్ తుది జట్టు అంచనానిశుభ్‌మన్ గిల్,అభిషేక్ శర్మ,సూర్యకుమార్ యాదవ్,తిలక్ వర్మ,హార్దిక్ పాండ్యా,శివమ్ దూబే,సంజూ శాంసన్, జితేష్ శర్మ,అక్షర్ పటేల్,జస్‌ప్రీత్ బుమ్రా,వరుణ్,చక్రవర్తి,కుల్దీప్ యాదవ్ / అర్ష్‌దీప్ సింగ్నిపేస్ బౌలర్లకు అనుకూల పిచ్ ఉండడంతో తొలి టీ20లో భారత బ్యాటింగ్, బౌలింగ్ కలయిక ఎలా రూపుదిద్దుకుంటుందో అభిమానుల్లో ఉత్సుకత పెరిగింది.

# స్లో ఓవర్లకు కఠిన శిక్ష




**–భారత ఆటగాళ్ల మ్యాచ్ ఫీజులో భారీ కోత...**

**విశాఖపట్నం** విశాఖ వేదికగా అద్భుత విజయంతో వన్డే సిరీస్‌ను కైవసం చేసుకున్న టీమిండియాకు ఐసీసీ నుంచి అనూహ్యమైన షాక్ తగిలింది. రాయ్‌పూర్ వన్డేలో నిర్ణీత సమయంలో ఓవర్లు పూర్తి చేయకపోవడంతో భారత క్రికెటర్ల మ్యాచ్ ఫీజులో 10 శాతం కోత విధించినట్లు అంతర్జాతీయ క్రికెట్ మండలి అధికారికంగా ప్రకటించింది.నిరాయ్‌పూర్ మ్యాచ్‌లో టీమిండియా 2 ఓవర్లు వెనకబడినట్టు రిఫరీ రిచీ రిచర్డ్‌సన్ నివేదించగా, ఆన్‌ఫీల్డ్ అంపైర్లు రాడ్ టక్నర్, రోహన్ పండిట్, థర్డ్ అంపైర్ నోగజ్‌స్కీ, ఫోర్త్ అంపైర్ మదన్‌గోపాల్ అందరూ దీనిని ఆమోదించారు.నిఐసీసీ కోడ్‌లోని ఆర్టికల్ 2.22 ప్రకారం స్లో ఓవర్ రేటు జట్టు మొత్తానికే వర్తిస్తుంది. కెప్టెన్ కేఎల్ రాహుల్ తన పొరపాటు అంగీకరించడంతో, శిక్ష అమలులోకి వచ్చింది.నిసిరీస్ పరంగా చూస్తే□రాంచీ మ్యాచ్‌లో ఉత్కంఠ విజయంతో ముందంజ వేసిన భారత్, రాయ్‌పూర్‌లో విరాట్ కోహ్లీ (105), రుతురాజ్ గైక్వాడ్ (102) శతకాలతో భారీ స్కోరు సాధించినప్పటికీ, సఫారీలు 359 పరుగుల లక్ష్యాన్ని మరో నాలుగు బంతులు మిగిలి ఉండగానే ఛేధించి సిరీస్‌ను సమం చేశారు. అనంతరం కీలకమైన మూడో వన్డేలో 9 వికెట్ల భారీ తేడాతో గెలిచి, భారత్ 2–1తో సిరీస్‌ను కైవసం చేసుకుంది.నిఅయినా ఈ శిక్షతో భారత జట్టుకు ఊహించని ధాక్కా తగిలినట్టే.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com